చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
ఆదివారం
హైదరాబాద్
16.03.2025
సంపుటి : 15 సంచిక: 187
పేజీలు: 8 వెల: రూ.5
@ChattamTV



## నితీశ్ కుమార్ రెడ్డి ఫుల్ ఫిట్.. సన్‌రైజర్స్‌తో కలవనున్న ఆల్‌రౌండర్

ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి ఫిట్‌నెస్ పరీక్షలో క్లియర్ అయినట్లు తెలుస్తోంది. వెన్ను నొప్పితో బాధపడుతున్న నితీశ్.. ఫుల్ ఫిట్ అయినట్లు ఓ రిపోర్టు ద్వారా వెల్లడైంది. అయితే త్వరలోనే అతను హైదరాబాద్ సన్‌రైజర్స్ జట్టుతో కలవనున్నట్లు కూడా వార్తలు అందుతున్నాయి. క్రికెటర్ నితీశ్ ఇటీవల జరిగిన ఆస్ట్రేలియా టెస్టు సిరీస్‌లో అద్భుతంగా రాణించిన విషయం తెలిసిందే. అయితే ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్ సమయంలో అతను గాయానికి గురయ్యాడు.

# భట్టి వర్సెస్ పల్లా

- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై వాడీవేడీ చర్చ
- కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పలు ఆరోపణలు
- ఇచ్చిన హామీల్లో 10 శాతమే అమలు చేసి మిగతా వాటిని గాలికి వదిలేశారని విమర్శ
- దశ, దిశ లేదంటూ గవర్నర్ ప్రసంగంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కామెంట్స్
- ఆయన వ్యాఖ్యలపై స్పందిస్తూ డిప్యూటీ సీఎం భట్టి కౌంటర్
- వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని పల్లాకు హితవు
- అమలు చేస్తున్న ప్రతి పథకం లెక్కలతో సహా చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం



**చట్టం హైదరాబాద్:** తెలంగాణ శాసన సభలో శనివారం వాడివేడి చర్చ జరిగింది. ప్రతిపక్ష నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై పలు ఆరోపణలు గుప్పించారు. ఎన్నికల హామీల్లో కేవలం 10 శాతం మాత్రమే అమలు చేస్తూ మిగతా వాటిని గాలికి వదిలేశారని మండిపడ్డారు. గవర్నర్ ప్రసంగంపైనా పల్లా పలు వ్యాఖ్యలు చేశారు. దశ, దిశ లేదంటూ గవర్నర్ ప్రసంగాన్ని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అహంకారపూరితంగా వ్యవహరిస్తూ జర్నలిస్టులపైనా కేసులు పెట్టి వేధిస్తోందని ఆరోపించారు. తెలంగాణ అస్తిత్వంపై కాంగ్రెస్ సర్కారు దాడి చేస్తోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోపణలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పందిస్తూ.. విద్యాసంస్థలు నడుపుతున్న పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రభుత్వానికి మంచి సలహాలు ఇస్తారని ఆశించామని, ఆయన మాత్రం అర్థంపర్థంలేని విమర్శలు చేస్తున్నారని అన్నారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలంటూ పల్లాకు హితవు పలికారు. ఉస్మానియా యూనివర్సిటీకి తొలిసారి దళిత వీసీని నియమించామని, మహిళా వర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టామని గుర్తుచేశారు.

**చంద్రబాబు చెప్పినట్లే..**

గత ప్రభుత్వంలో భాగస్వామి అయిన పల్లా రాజేశ్వర్ రెడ్డి ఏనాడైనా మహిళా యూనివర్సిటీని సందర్శించారా అని నిలదీశారు. విద్యాశాఖపై సమీక్ష జరపడానికి సీఎం రేవంత్ రెడ్డికి సమయంలేదంటూ పల్లా చేసిన ఆరోపణలను భట్టి విక్రమార్క కొట్టిపారేశారు. విద్యాశాఖలో తమ ప్రభుత్వం భారీగా ఉద్యోగాలు కల్పించిందని చెప్పారు. భట్టి విక్రమార్క ఆరోపణలపై పల్లా మాట్లాడుతూ..గత ప్రభుత్వ హయాం (20142023) లో 30 మందికి పైగా వీసీలను నియమించినట్లు పేర్కొన్నారు. విద్యాశాఖపై ప్రభుత్వం దృష్టిపెడితే రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యికి పైగా పాఠశాలలు ఎందుకు మూతపడ్డాయని ప్రశ్నించారు. దాదాపు 2 లక్షల మంది విద్యార్థులు ఎందుకు బడి మానేశారని నిలదీశారు. పేర్లు మార్చడం వంటి చిన్న చిన్న పనులను పెద్దగా చెప్పుకోవడం మాని విద్యాశాఖలో సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేయాలన్నారు. పొరుగు రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పినట్లే కేఆర్ఎంబీ నడుస్తోందని ఆరోపించారు. మనకు హక్కుగా రావాల్సిన నీటి వాటాపై పోరాడాలని సీఎం రేవంత్‌రెడ్డికి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సూచించారు.



# వచ్చే ఏడాది కల్లా సికింద్రాబాద్ స్టేషన్ పనులు పూర్తి

- రాబోయే ఐదేళ్లలో రాష్ట్రంలో రైల్వేస్టేషన్ల స్వరూపమే మారబోతుంది
- గతంలో రైల్వే స్టేషన్ల పరిస్థితి అధ్వానంగా ఉండేది: కిషన్ రెడ్డి
- డీలిమిటేషన్ చేస్తే సీట్లు తగ్గుతాయనేది ప్రతిపక్షాల దుష్ప్రచారం
- త్రిభాషా విధానం దేశంలో ఇప్పుడు కొత్తదేమీ కాదు
- ఏ ఒక్కరిపై బలవంతంగా హిందీని రుద్దే ప్రయత్నం చేయడం లేదు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- రైల్వే ఎంజీ అరుణ్ కుమార్ జైన్‌లో కలిసి బేగంపేట్ రైల్వే స్టేషన్ పనుల పరిశీలన

**చట్టం, హైదరాబాద్:** డీలిమిటేషన్ చేస్తే సీట్లు తగ్గుతాయనేది ప్రతిపక్షాల దుష్ప్రచారం మాత్రమే అని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. పునర్విభజనకు సంబంధించి 2009లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటి విధానాలే ఇప్పటికీ కొనసాగుతున్నాయని చెప్పారు. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనపై కొత్త విధానం రాలేదన్నారు. శనివారం రైల్వే ఎంజీ అరుణ్ కుమార్ జైన్ తో కలిసి కిషన్ రెడ్డి బేగంపేట్ రైల్వే స్టేషన్ డెవలప్మెంట్ పనులను పరిశీలించారు. రాబోయే ఐదేళ్లలో తెలంగాణలోని రైల్వే స్టేషన్ల స్వరూపమే మారబోతున్నదని కిషన్ రెడ్డి చెప్పారు. బేగంపేట రైల్వే స్టేషన్‌లో అందరూ మహిళా ఉద్యోగులే ఉండేలా చూస్తామన్నారు. వచ్చే ఏడాది నాటికి సికింద్రాబాద్ స్టేషన్ పనులు పూర్తవుతాయని ప్రస్తుతం శరవేగంగా పనులు జరుగుతున్నాయన్నారు. రూ. 26.55 కోట్లతో మొదటి విడత పనులు జరుగుతున్నాయి. మరో రూ. 12 కోట్లతో రెడో విడత పనులు పూర్తి చేస్తామన్నారు. గతంలో రైల్వే స్టేషన్ల పరిస్థితి అధ్వానంగా ఉండేదని ప్రధాని మోడీ స్వచ్ఛభారత్ ప్రోగ్రామ్ ద్వారా స్వచ్ఛ రైల్వే స్టేషన్ పేరుతో వినూత్న మార్పులను తీసుకువచ్చామన్నారు.

**5 వందే భారత్ ట్రైన్లు వచ్చాయి..**

రాష్ట్రంలో రైల్వే ట్రాక్‌ల దగ్గర ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సికింద్రాబాద్ కు 5 వందే భారత్ ట్రైన్లు వచ్చాయన్నారు. చర్లపల్లితో పాటు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ల వద్ద అప్రోచ్ రోడ్లు బాగుండాలన్నారు. దీనికి భూసేకరణ చేయాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని దానిని వేగంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జంటనగరాల్లో ఉన్న రైల్వే స్టేషన్ల ఆధునీకీకరణ కోసం ప్రధాని నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశామన్నారు. ఇందుకు ప్రధాని అంగీకరించారన్నారు. త్రిభాషా విధానం ఈ దేశంలో కొత్తదేమీ కాదని కిషన్ రెడ్డి అన్నారు. ఏ ఒక్కరిపై బలవంతంగా హిందీని రుద్దే ప్రయత్నం చేయడం లేదని న్నారు. ముఖ్యమంత్రిగా స్టాలిన్ ఏ చేశారో చెప్పి తమిళనాడు ప్రజలకు ఓట్లు అడగాలని అంతే తప్ప భాష పేరుతో దేశాన్ని విభజించాలని చూడటం సరికాదన్నారు. తమిళ భాషలో తీసిన సినిమాలు హిందీలో డబ్ చేసి నిర్మాతలు లాభాలు పొందుతున్నారు. వాళ్లకా లాభాలు ఎలా వస్తున్నాయని ప్రశ్నించారు.



# మా జోలికొస్తే వదలం

- తెలంగాణలో బీజేపీ వస్తే దేశం విడిచి పారిపోయేది ఒవైసీనే
- కొందరు ఫాల్తూ గాళ్లు పార్టీ నుంచి వెళ్లిపోతే మాదే పవర్
- బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి సంచలన కామెంట్స్

**చట్టం, హైదరాబాద్:** ఒవైసీ బ్రదర్స్ పైన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర విమర్శలు చేశారు. పవిత్రమైన రంజాన్ మాసాన హిందువులపై ఒవైసీ సోదరులు విషం కక్కుతున్నారని ఫైరయ్యారు. ఒవైసీ ఓ మెంటల్ గాడు అంటూ ఓ రేంజ్‌లో విరుచుకపడ్డారు. సొంత పార్టీ నేతలపై కూడా రాజాసింగ్ మరోసారి రెచ్చిపోయారు. 'కొంతమంది ఫాల్తూ గాళ్లు మా పార్టీ నుంచి వెళ్లిపోతే తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుంది. అప్పుడు రాష్ట్రం నుంచి పారిపోయే మొదటి వ్యక్తి ఒవైసీనే. అసదుద్దీన్ ఒవైసీకి మెంటల్ వచ్చింది.. ఆయనకు ట్రీట్మెంట్ ఇప్పించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరుతున్నా' అని రాజాసింగ్ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కమలం పార్టీ అధికారంలోకి రాగానే ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ దేశం వదిలిపోయేలా చేస్తామని ఎమ్మెల్యే రాజా సింగ్ వార్నింగ్ ఇచ్చారు. లేదా తాను బీజేపీలో జాయిన్ అవుతానని అసదుద్దీన్ ఒవైసీ తమ నేతల కాళ్లు పట్టుకుంటారని ఎద్దేవా చేశారు. అప్పుడు మేం వదిలేస్తామని చెప్పుకొచ్చారు. పవిత్రమైన రంజాన్ పండగ సందర్భంగా ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ లేనిపోని కామెంట్స్ చేస్తున్నారని రాజాసింగ్ ఫైరయ్యారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం తరహాలో తెలంగాణ రాష్ట్రంలో కూడా జుమ్మికి నమాజ్ చేస్తే బాగుంటుంది అన్న యోగి ఆదిత్యనాథ్ మాటలకు అసదుద్దీన్ ఓవైసీకి రాజాసింగ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో హోలీ పండుగ ప్రశాంతంగా జరగకూడదని అసదుద్దీన్ ఒవైసీ కుట్ర చేశారని మండిపడ్డారు. హైదరాబాద్‌లో లేనిపోని అల్లర్లు సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని అసదుద్దీన్ ఒవైసీ కుట్ర చేశారని ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపించారు.

# సోషల్ మీడియా ఇబ్బందిగా మారింది

- నా ఫోటోలు మార్ఫింగ్ చేసి.. మానసిక ఆవేదనకు గురి చేశారు
- సోషల్ మీడియా ద్వారా నేను కూడా చాలా ఇబ్బంది పడ్డాను
- మంత్రి సీతక్క



**చట్టం, హైదరాబాద్:** బీఆర్ఎస్ సోషల్ మీడియా ద్వారా లబ్ధి పొందాలని చూస్తోందని మంత్రి సీతక్క ఆరోపించారు. 'సోషల్ మీడియా ద్వారా నేను కూడా చాలా ఇబ్బంది పడ్డాను. నాపై పెట్టిన పోస్టులకు మానసికంగా ధైర్యం కోల్పోయా. నిజాయతీగా పనిచేసే మహిళల ధైర్యాన్ని సోషల్ మీడియా దెబ్బ తీస్తుంది. ఒక మంచి పని చేసి సోషల్ మీడియాలో పోస్టు చేస్తే దాన్ని స్ఫూర్తిగా తీసుకొని మరో పది మంది సాయం చేసేలా ఉండాలి. మార్చురీ అన్న పదం ఒక వ్యక్తిని ఉద్దేశించి అన్నది కాదు.. ఒక పార్టీని అన్నారు. రాజకీయంగా ఎదుర్కోవాలి.. కానీ, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేయడమేంటి? బాడీ షేమింగ్ చేయకూడదు. సోషల్ మీడియాకి హద్దు ఉండాలి. అబద్ధాలకి బ్రాండ్ అంబాసిడర్‌గా బీఆర్ఎస్ మారింది. ఒక అబద్ధాన్ని వంద సార్లు చెబితే నిజం అవుతుందని ఆ పార్టీ నమ్ముతోంది. సోషల్ మీడియాలో బీఆర్ఎస్, బీజేపీ అన్నదమ్ములు. సోషల్ మీడియాలో పెట్టే పోస్టుల విషయంలో కట్టడికి ఒక చట్టం తీసుకు రావాలి. గత ఏడాది నుంచి ఇది ఎక్కువ అవుతుంది. అన్న చెల్లెల్లు చేతిలో చెయ్యి వేసుకున్నా.. మరోకరకంగా చూపుతున్నారు. సోషల్ మీడియాను మంచికి వాడాలి.. చెడు కు కాదు. కరోనా సమయంలో ఎంతో సర్వీస్ చేసా.. దాన్ని కూడా సోషల్ మీడియాలో నన్ను విమర్శించారు. అబద్ధాల పైనే బీఆర్ఎస్ నడుస్తుంది. అబద్ధానికి అర్థం బీఆర్ఎస్. ఏ రోజుకైనా నిజమే గెలుస్తుంది. సోషల్ మీడియా కట్టడి అవసరం. సోషల్ మీడియా ద్వారా మాపై బురద చల్లుతున్నారు....కడుక్కోవడం మా వంతు అవుతుంది' అని సీతక్క వ్యాఖ్యానించారు.

# మంత్రి ఉత్తమ్‌వి పచ్చి అబద్ధాలు

- ఆయన ద్రోహం వల్లే కృష్ణా జలాల విషయంలో అన్యాయం
- ఆనాడు మంత్రి పదవి కోసం తెలంగాణ కోసం మాట్లాడలేదు
- కిరణ్ కుమార్‌రెడ్డి మంత్రి పదవి ఇస్తాడనే ఆశతో ఉత్తమ్ నోరెత్తలేదు
- రేవంత్‌రెడ్డి విజ్ఞత, సంస్కారం లేకుండా మాట్లాడుతున్నరు
- ఇంత నీచపు మాటలు మాట్లాడే సీఎంను తానెప్పడూ చూడలేదు
- కేసీఆర్ చావు కోరుకోవడం తప్పు అందుకే అసెంబ్లీలో సీఎం స్పీచ్‌ను బహిష్కరించాం
- మాజీ మంత్రి హరీశ్ రావు కీలక వ్యాఖ్యలు



**చట్టం , హైదరాబాద్:** మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పచ్చి అబద్ధాలు మాట్లాడారని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల 299 టీఎంసీల నీటి పంపకాలు చేశారని చెప్పారు. 299 టీఎంసీల నీటి వినియోగం కంటే ఎక్కువ ప్రాజెక్టులు లేవని తెలిపారు. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ చావును సీఎం రేవంత్ రెడ్డి కోరుకున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో హరీశ్‌రావు చిట్‌చాట్ చేశారు. తెలంగాణ కోసం ప్రాణాలు ఫణంగా పెట్టిన కేసీఆర్ చావు కోరుకోవడం తప్పు.. అందుకే అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి స్పీచ్‌ను బహిష్కరించామని హరీశ్ రావు అన్నారు. తెలంగాణలో ప్రాజెక్టులు కట్టలేదు కాబట్టి..299 టీఎంసీల నీరు తాత్కాలికంగా కేటాయించారని గుర్తుచేశారు. ప్రాజెక్టులు కట్టని పాపం కాంగ్రెస్‌దేనని విమర్శించారు. ఢిల్లీకి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ వెళ్లారని.. నీటి కేటాయింపుల పై చర్చించారని చెప్పారు. తెలంగాణకు అన్యాయం జరిగేలా ఎందుకు ఒప్పుకుని వచ్చారని హరీశ్ రావు ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు కోసం పీజేఆర్ కొట్లాడారు.

**ద్రోహ చరిత్ర ఉత్తమ్‌ది..**

ఉత్తమ్ కుమార్ రెడ్డి పదవుల కోసం పెదవులు మూసుకున్నారని ఆరోపణలు చేశారు. తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఒక్క రోజు కూడా వ్యతిరేకించలేదని.. 40 రోజులు అసెంబ్లీని స్థంభింపజేశామని గుర్తుచేశారు. తెలంగాణ కోసం తాము ఆ రోజు ఆరు మంత్రి పదవులు వదులుకున్నామని చెప్పారు. మంత్రి ఉత్తమ్ ఏపీ సీఎం చంద్రబాబు దగ్గరకు వెళ్లి భోజనం చేసి వచ్చారు.. కృష్ణ నీటిలో తెలంగాణకు అన్యాయం చేశారని హరీశ్‌రావు మండిపడ్డారు. ఆ తర్వాత ఉత్తమ్ కుమార్ రెడ్డి శ్రీశైలం ఖాళీ చేసే లాగా ద్రోహం చేశారని హరీశ్‌రావు విమర్శించారు. సెక్షన్ 3ను సాధించింది కేసీఆర్ అని గుర్తు చేశారు. 573 టీఎంసీల నీళ్లు సెక్షన్ 3 ద్వారా తెచ్చింది తామేనని చెప్పారు. ద్రోహ చరిత్ర ఉత్తమ్‌ది.. త్యాగ చరిత్ర బీఆర్ఎస్‌ది అని ఉద్ఘాటించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై స్టే తెచ్చింది బీఆర్ఎస్ అని తెలిపారు. నల్గొండలో పంటలు ఎండిపోవడానికి కాంగ్రెస్ కారణం.. కృష్ణ నీళ్లను సముద్రంలో కలిపారని ధ్వజమెత్తారు. కేసీఆర్ సీతారామ ప్రాజెక్టు కట్టడం వల్ల ఖమ్మం జిల్లాకు నీళ్లు ఇవ్వగలిగామని గుర్తు చేశారు. హుజూర్ నగర్‌ను ముంపునకు గురి చేసి ఆంధ్రాలో మూడో పంటకు నీళ్లు ఇచ్చారని ఆరోపించారు. పులిచింతల నిర్వాసితులకు వందల కోట్ల రూపాయలు ఇచ్చి కాపాడుకున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# నన్ను కూడా కొట్టారు

- కాంగ్రెస్ హయాంలో ఏడు రోజులు జైలు తిండి తిన్నా
- కఠినంగా వ్యవహరించి నాపై భౌతికంగా దాడి చేశారు
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు



**చట్టం,అస్సాం:** అస్సాంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తాను కూడా నిర్బంధాలను ఎదుర్కొన్నానని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. విద్యార్థిగా ఉన్నప్పుడు నిర్వహించిన ఆందోళన కారణంగా తనని జైల్లో పెట్టారని, తనపట్ల కఠినంగా వ్యవహరించారని పేర్కొన్నారు. డెర్గావ్‌లోని లచిత్ బర్ఫుకాన్ పోలీసు అకాడమీ ప్రారంభోత్సవం సందర్భంగా శనివారం తన విద్యార్థి జీవితాన్ని అమిత్ షా గుర్తు చేసుకున్నారు. 'అస్సాంలో హితేశ్వర్ సైకియా ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రధాని ఇందిరా గాంధీకి వ్యతిరేకంగా విద్యార్థులంతా కలిసి ఆందోళన నిర్వహించాం. అప్పట్లో నన్ను 7 రోజుల పాటు జైల్లో పెట్టారు. నా పట్ల కఠినంగా వ్యవహరించారు. నాపై భౌతికంగా దాడి చేశారు కూడా' అని అమిత్ షా అన్నారు. సైకియా అస్సాంకు కాంగ్రెస్ తరఫున రెండు పర్యాయాల పాటు ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా అస్సాంలో శాంతికి ఏమాత్రం కృషి చేయలేదని అమిత్ షా దుయ్యబట్టారు. తాము అధికారంలోకి వచ్చిన 10 ఏళ్లలో రాష్ట్రంలో శాంతిభద్రతలు మెరుగయ్యాయని చెప్పారు. 10 వేల మంది యువత ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలో కలిశారని పేర్కొన్నారు. ఈ పోలీసు అకాడమీకి లచినత్ బర్ఫుకన్ పేరు పెట్టినందుకు ముఖ్యమంత్రి హిమంతబిశ్వ శర్మకు కృతజ్ఞతలు తెలిపారు. మొఘలుల సామ్రాజ్యకాంక్షను, వారి దాష్టీకాలను ఎదుర్కొన్న వారిలో లచిత్ బర్ఫుకన్ ఒకరు. ఆయన చరిత్ర కేవలం అస్సాంకు మాత్రమే పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా తెలియాల్సిన అవసరం ఉందని అమిత్ షా అన్నారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## సీపీ సాయి చైతన్యని కలిసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**చట్టం, నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాదు జిల్లా నూతన పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన సాయి చైతన్యను నిజామాబాదు అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నిజామాబాదు జిల్లాలో లా &ఆర్డర్ అదుపు చేయడంలో కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్నా డ్రగ్స్, గంజాయి, మారకద్రవ్యల పైన ఉక్కు పాదం మోపి యువతను వాటి బారిన పడకుండా రక్షించాలని అన్నారు, మారకద్రవ్యల పైన పోలీస్ శాఖ వారు కళాశాల విద్యార్థుల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. నగరంలో వరుస దొంగతనాలు చైన్ స్నాచింగ్, ఆటో, బైక్ దొంగతనాలు అరికట్టి ప్రజలకు రక్షణగా నిలవాలన్నారు. నగరంలో ట్రాఫిక్ సమస్య, ఫుట్ పాత్ కబ్జాలు, అక్రమ భూ కబ్జాలపై ప్రతేక ద్రుష్టి పెట్టాలని కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోని సామాన్య ప్రజలకు అండగా నిలవాలని సూచించారు. జిల్లా అభివృద్ధి, లా & ఆర్డర్ కాపాడటంలో పోలీస్ శాఖ వారు తీసుకునే ప్రతి అంశంలో ఎమ్మెల్యేగా తన మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేసారు.

## రెండు దొంగతనం కేసులలో నింధితునికి 8నెలల కారాగార జైలు శిక్ష... జరిమానా



**చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** రెండు దొంగతనం కేసులలో నింధితునికి 8 నెలల కారాగారా శిక్షతో పాటు 100 రూ॥ జరిమానా విధిస్తూ వేములవాడ ప్రథమశ్రేణి న్యాయమూర్తి జ్యోతిర్మయి గురువారం తీర్పు వెల్లడించినట్లు వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు.... నిర్మల్ పట్టణానికి చెందిన రాథోడ్ బాలాజీ తండ్రి కెమెజీ (31) అనే వ్యక్తి, వేములవాడకు చెందిన మంజీడి రాజయ్య తండ్రి పెద్ద వీరయ్య (60) అను వారికి చెందిన సెల్ ఫోన్స్ దొంగతనంనకు పాల్పడిన రాజన్న సిరిసిల్ల తంగళ్లపల్లి గ్రామానికి చెందిన ఎండి.ఇర్ఫాన్ తండ్రి ఎండి దావల్ (28) తేది.11062024 రోజున మరియు తేదీ. 12.06.2024 రెండు కేసులలో వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా రెండు కేసులు నమోదు చేసి నిందితున్నీ రిమాండ్ కి తరలించడం జరిగిందన్నారు. విచారణ అనంతరం విచారణ అధికారి అంజయ్య కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా సిఎంఎస్ ఎస్.ఐ రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ సురేష్ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టారు. ప్రాసిక్యూషన్ తరుపున విక్రాంత్ కేసు వాదించగా పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి జ్యోతిర్మయి నింధితునికి 8 నెలల కారాగార జైలు శిక్షతో పాటు 100 రూపాయలు జరిమానా విదించడం జరిగిందని పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు.

## రైతులకు నష్టపరిహార చెక్కులను అందజేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**చట్టం వికారాబాద్ ప్రతినిధి:** కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కొడంగల్ నియోజకవర్గం, దుద్యాల మండలం, హకీంపేట కు సంబంధించిన రైతులకు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ లతో కలిసి నష్ట పరిహార చెక్కులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అందజేశారు. దుద్యాల మండలం హకీంపేటలో సర్వే నెంబర్ 252 లో 31 మంది రైతులు 55.35 ఎకరాల భూమిని బహుళార్ధసాధక పారిశ్రామిక పార్క్ కు తమ భూములను కేటాయించేందుకు సమ్మతి తెలుపనైనది. పారిశ్రామిక పార్కు కు భూములను కేటాయించిన రైతులకు నష్టపరిహారం కింద చెక్కులను అందజేశారు.

## వనస్థలిపురంలో ఘనంగా ఫార్మసీ హబ్ మెడికల్ షాప్ ప్రారంభం



**చట్టం, వనస్థలిపురం :** వనస్థలిపురం గణేష్ టెంపుల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఫార్మసీ హబ్ మెడికల్ షాప్ ను మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై షాప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ.. నాణ్యమైన మందులు,సేవలతో వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. వినియోగదారులను చిరునవ్వుతో పలకరిస్తూ వారి అభిమానాన్ని చూరగొనాలన్నారు. ఈ సందర్భంగా షాపు యజమానులకు ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మెడికల్ షాప్ నిర్వాహకులు నీలకంఠం నాగార్జున, మల్లికంటి ఆంజనేయులు మాట్లాడుతూ.. తాము ఇంతకుముందు నల్గొండ జిల్లా కొండమల్లేపల్లిలో రెండు షాపులు నిర్వహిస్తున్నామని, అక్కడ ప్రజలు తమను బాగా ఆదరిస్తుండడంతో, హైదరాబాద్ లో తమ వ్యాపారం విస్తరించాలని నిర్ణయించుకుని వనస్థలిపురం గణేష్ టెంపుల్ వద్ద 3వ బ్రాంచ్ ప్రారంభించామని తెలియజేశారు. ప్రారంభోత్సవం సందర్భంగా తమ కస్టమర్లకు అన్ని రకాల మందులపై 20 శాతం తగ్గింపు ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9502218666 ఫోన్ నెంబర్ కు కాల్ చేసి సంప్రదించాలన్నారు.

## చైతన్య నగర్ కాలనీలో ఘనంగా హలో కిడ్స్ ప్రీస్కూల్ ప్రారంభం




**చట్టం, వనస్థలిపురం :** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన హలో కిడ్స్ ప్రీస్కూల్ ను నిర్వాహకులు డా. హనుమాండ్ల రఘుపతి, ఎల్. శివ శంకర్ రెడ్డి, డి. శ్రవణ్ కుమార్ శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు డా. హనుమాండ్ల రఘుపతి మాట్లాడుతూ.. ఈ ప్రీ స్కూల్లో రెండు నుంచి ఆరేళ్ల లోపు చిన్నారులకు ప్రవేశం కల్పిస్తామని తెలిపారు. ప్రీ స్కూల్ కు వచ్చే విద్యార్థులకు యూకేజీ వరకు మెరుగైన ఆంగ్ల బోధనతో పాటు సులువుగా అర్థమయ్యేలా అక్షర మాల, కలర్ఫుల్ వాల్ రైటింగ్స్, చిత్రాలు తదితర వసతులు సమకూర్చామన్నారు. విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దేందుకు ప్రీస్కూల్ దోహదపడనుందని నిర్వాహకులు తెలిపారు. తమ స్కూల్లో అనుభవజ్ఞులైన టీచర్లు, ఆయాలు ఉన్నారని, విద్యార్థులను నిరంతరం పర్యవేక్షిస్తారని తెలిపారు. స్కూల్ వాతావరణం చెట్లు, పచ్చదనంతో ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు. పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు డా. హనుమాండ్ల రఘుపతి, ఎల్. శివ శంకర్ రెడ్డి, డి. శ్రవణ్ కుమార్ తదితరులు తెలిపారు

# అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి: సిఐటియు

- **ఈనెల. 17 18 తేదీలలో జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే మహా ధర్నా జయప్రదం చేయండి. సిఐటియు.**

**చట్టం బిచ్కుంద;** తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్. సిఐటియు. కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగే కలెక్టరేట్ ముందు 48 గంటల ధర్నా. మరియు వంట వార్పు కార్యక్రమాన్ని. కామారెడ్డి జిల్లాలోని. అంగన్వాడీ టీచర్స్ మినీ టీచర్స్. అండ్ హెల్పర్స్ ప్రతి ఒక్కరూ. అంగన్వాడి సెంటర్స్ మొత్తం బంద్ పెట్టి మహాధర్నా కార్యక్రమంలో ప్రతి ఒక్క టీచర్ హెల్త్ పాల్గొనాలని. అంగన్వాడీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు. వి. సురేష్. ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ. అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యేలకు. మంత్రులకు అనేక సందర్భాలలో వినతి పత్రాలు ఇచ్చిన కానీ ప్రభుత్వం స్పందించట్లేదు అందుకే అంగన్వాడి యూనియన్ రాష్ట్ర కమిటీ తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల ముందు 48. గంటల ధర్నా వంటవారపు కార్యక్రమం నిర్వహించ దానికి పిలుపునిచ్చింది. కావున రాష్ట్రప్రభుత్వం ఇప్పటికైనా అంగన్వాడీలకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయాలని. అంగన్వాడి ఉద్యోగులు అందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం. 26 వేల చెల్లించాలని. నూతన విద్యా విధానాన్ని అంగన్వాడి కేంద్రాలలో అమలు చేసే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని. పీఎం శ్రీ. పథకాన్ని. ప్రీ ప్రైమరీ స్కూల్ విధానాన్ని. అంగన్వాడీలో నిర్వహించే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని. రిటైర్మెంట్ అయినా అంగన్వాడికి టీచర్లకు హెల్పర్లకు. ప్రభుత్వం ప్రకటించిన టీచర్ కి రెండు లక్షలు. హెల్పర్ కు లక్ష రూపాయలు బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలని. రిటైర్మెంట్ అయిన అంగన్వాడీ టీచర్ మరియు హెల్పర్లకు. ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని. అంగన్వాడీలలో. పెరిగిన ధరలకు అనుగుణంగా ఆరోగ్య లక్ష్మి. నేను చార్జీలు పెంచాలి. పెండింగ్ లో ఉన్న. డి ఏ డి ఏ లను. వెంటనే విడుదల చేసి ఇవ్వాలని. అంగన్వాడీలకు సంబంధం లేని. ప్రభుత్వం వేరే వి ఇతర పనులకు. మరియు సర్వేలకు. మినహాయించాలని. అంగన్వాడి కేంద్రం భవనాలు. మంజూరు చేయాలని. ప్రతి అంగన్వాడి సెంటర్లలో. టాయిలెట్స్. మరియు. విద్యుత్ సౌకర్యం కల్పించాలని. తదితర సమస్యలు పరిష్కరించాలని చేసే ఈ మహా ధర్నా కార్యక్రమంలో కామారెడ్డి జిల్లాలో ఉన్న అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అందరూ పాల్గొని విజయవంతం చేయాలని. అంగన్వాడి యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు. వి. సురేష్. ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేశారు.




## ఎరుకల వాడకు తీవ్రంగా వాటర్ సమస్య

- **ఎరుకల వాడకు తీవ్రంగా వాటర్ సమస్య**
- **పట్టించుకోని జిపి సెక్రటరీ**
- **ఎంపీడీవోకు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం**
- **పట్టించుకోని అధికారులు ఇబ్బందులు పడుతున్న ప్రజలు**



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం రాజక్క పేట గ్రామము ఎరుకల వాడకు గత 20 రోజుల నుంచి వాటర్ సమస్య తీవ్రంగా ఉంది. ఈ మధ్యకాలంలో నల్ల వాటర్ కి మోటార్లు బిగించడం వల్ల కుళాయిల్లో నీళ్లు రావడం లేదు. దానితో నీటి సమస్య మరింత కొరతగా ఉంది. ఇదే సమస్యని విలేజి సెక్రెటరీ దృష్టికి తీసుకువెళ్తే వాళ్లు గ్రామ సిబ్బంది అయినా సెక్రెటరీ వస్తున్నారు వెళ్తున్నారు తప్ప... ఆ వాటర్ సమస్యకి ఎలాంటి పరిష్కారం చూపించడం లేదు. ఈ సమస్య తీరేంత వరకు కనీసం గ్రామపంచాయతీ సంబంధించిన ఒక వాటర్ ట్యాంకర్ వాడుకు ఆరేంజ్ చేయమన్నా కూడా వాళ్ళు ఎలాంటి ప్రయత్నం కూడా చేయడం లేదు చాలా నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారు. మా యొక్క వాడకి కనీసం ఒక బోరు గాని, ఒక వాటర్ ట్యాంక్ గాని ఎలాంటి అవకాశం లేదని ఎరుకల వాడ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నీటి సమస్య వల్ల మేము నీళ్ల కోసం పొలం వద్దకు, బాయి వద్దకు నీళ్ల కోసం వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సిబ్బంది, గ్రామ సెక్రెటరీ వాళ్లు ఈ నల్లలకి మోటర్లు బిగించిన మోటార్లను తీసుకుపోవడం లేదు. వాళ్ళ మీద ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. రాజకీయ ప్రోత్సలం లేక ముడుపులే ఏమైనా అందుతున్నాయేమో...? ఈ మధ్యనే ఈ నీటి సమస్యను దుబ్బాక ఎంపీడీవోకి కూడా చెప్పటం జరిగిందని, కానీ వారి నుంచి కూడా ఎలాంటి స్పందన లేదని పేర్కొంటున్నారు. ఈ నీటి సమస్యతో ఇక్కడున్న కుటుంబాలు మరి తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## స'హ చట్టం పరిరక్షణ కమిటీ మండల కార్యదర్శిగా నీల రవి నియామకం

- **స'హ చట్టం పరిరక్షణ కమిటీ మండల కార్యదర్శిగా నీల రవి నియామకం**




**చట్టం ఎల్లారెడ్డి:** సహకార చట్టం పరిరక్షణ కమిటీ ఎల్లారెడ్డి మండల కార్యదర్శిగా నీల రవి ని నియమిస్తునట్లు సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ మహమ్మద్ సలీం పేర్కొన్నారు. ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని 4వ వార్డు దేవునిపల్లి గ్రామానికి చెందిన నీల రవి సమాచార హక్కు చట్టం 2005 (RTI act PC 2005) ఎల్లారెడ్డి మండల కార్యదర్శిగా నియామక పత్రం అందజేశారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నీల రవి మాట్లాడుతూ.. నాపై నమ్మకం ఉంచి సమాచార హక్కు చట్టం ఎల్లారెడ్డి మండల పరిరక్షణ కమిటీ కార్యదర్శిగా నియమించినందుకు సమాచార హక్కు చట్టం తెలంగాణ రాష్ట్ర పరిరక్షణ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ సలీం కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం నీల రవి పాత్రికేయులతో మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ అనేది భారత పౌరులకు, ప్రభుత్వ కార్యాలయాలు మరియు సంస్థల నుండి సమాచారం పొందే హక్కును కల్పించే చట్టం అన్నారు. దీని ముఖ్య ఉద్దేశ్యం ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకతను మరియు జవాబుదారీతనాన్ని పెంచుతూ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తుందన్నారు. ఈ చట్టం పౌరులకు ప్రభుత్వ కార్యకలాపాల గురించి తెలుసుకునే హక్కును ఇస్తుందని, ఇది ప్రజలకు చాలా ఉపయోగకరమైన చట్టం అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఆయనతో పాటు సమాచార హక్కు చట్టం 2005 (RTI act PC 2005) పరిరక్షణ కమిటీ కామారెడ్డి జిల్లా సలహాదారులు మదర్ పాష, భవానిపేట్ గ్రామ కార్యదర్శి మోహన్ రెడ్డి మరియు కొనపూర్ మెంబర్ సయ్యద యూసుఫ ఉన్నారు.

## విద్యార్థుల మేధాశక్తికి కృత్రిమ మేధ ఆధారిత విద్యా బోధనా


- **ఎఫ్ ఎల్ ఎన్ ల్యాబ్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**



**చట్టం నిజాంసాగర్ :** కృత్రిమ మేధాతోనే విద్యా రంగంలో సంస్కరణలు సాధ్యమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. శనివారం నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో కృత్రిమ మేధ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్య బోధన సెంటర్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పాఠశాలల అభివృద్ధిలో గ్రామస్తుల సహకారం ఎంతో అవసరమని అన్నారు.ఏ ఎక్స్ ఎల్ ల్యాబ్ విద్యార్థులకు సులభంగా మౌలిక భాషా గణిత సామర్థ్యాలను సాధించడానికి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు తమకు వచ్చిన నిధులను పూర్తిస్థాయిలో పాఠశాల అభివృద్ధికి సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థులకు ఉన్నత విద్యకు కంప్యూటర్ విద్య ఎంతో అవసరం అన్నారు. శ్రద్ధతో చదువుకుని ఉన్నత లక్ష్యాన్ని సాధించాలని కోరారు. తల్లి దండ్రుల సమావేశంలో పాల్గొని విద్యార్థులు తల్లి దండ్రులతో మాట్లాడారు. అనంతరం నిజాంసాగర్ మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నమూనాను పరిశీలించారు. అర్హులైన ప్రతి పేద వారికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని తెలిపారు. అధికారులు నిర్లక్ష్యం వీడి లబ్ధిదారులకు సహకరించాలని కోరారు. అదేవిధంగా పల్లె పకృతి వనం నర్సరీని పరిశీలించి మొక్కలు ఎండిపోకుండా నీళ్ళు పట్టాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా విద్య శాఖ అధికారి రాజు,తహసిల్దార్ బిక్షపతి ,ఎంపీడీవో గంగాధర్,జిల్లా క్వాలిటీ కో ఆర్డినేటర్ వేణుగోపాల్, ఎంఈఓ లు తిరుపతిరెడ్డి,అమర్ సింగ్, హౌసింగ్ పిడి విజయ్ పాల్ రెడ్డి, డిఈ గోపాల్,మండల స్పెషల్ ఆఫీసర్ ప్రమీల,ఎంపీఓ అనిత, ప్రధానోపాధ్యాయులు వెంకట్ రామ్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రామచందర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయిబాబా, పంచాయతీ కార్యదర్శులు భీమ్ రావు,తుకారం,కాల్ సింగ్ అమ్మ ఆదర్శ పాఠశాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సస్పెన్షన్ ఎత్తివేయాలి

- **సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం**
- **నవీపేట్ లో బిఆర్ఎస్ పార్టీ నేతల నిరసనలు**



**చట్టం, నవీపేట్ :** బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ వేటును ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, నిజామాబాద్ ఎమ్మెల్సీ కవిత, బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ అమీర్ పిలుపు మేరకు నవీపేట్ మండల కేంద్రంలోని శివాజీ చౌక్ వద్ద మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం రాస్తారోకో ధర్నా నిర్వహించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఖండిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్ రావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతులను నొక్కడం సరికాదని కాంగ్రెస్ ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. తక్షణమే ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సస్పెన్షన్ వేటును ఎత్తివేసి శాసన సభలోకి అనుమతించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నవీపేట్ సొసైటీ చైర్మన్ నేలకంటి అంబన్న, వైస్ చైర్మన్ దొంత ప్రవీణ్, జిల్లా నాయకులు తెడ్డు పోశెట్టి, మాజీ ఎంపీపీ సూరిబాబు, లోకం నర్సయ్య, సీనియర్ నాయకులు అల్లం రమేష్, కలిపి మల్లేష్, తాహెర్ బిన్ జాఫర్, గైని సతీష్, ఈర్నాల స్వామి, రాములు, గైని మోహన్, తోంటిరవి, రమేష్, సయ్యద్ అప్సర్,శ్యామ్, పులి సాయిలు, న్న ఒడ్డెన్న, వడ్డే రవి, మహిళా నాయకురాలు పల్లెవ్వ తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించాలి : అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్




**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వినియోగదారుల హక్కులు, స్థిరమైన జీవన విధానానికి న్యాయమైన పరివర్తన/మార్పు అనే అంశంపై వివిధ శాఖల అధికారులు వినియోగదారులతో శనివారం కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ ప్రజలకు వినియోగదారుల హక్కుల చట్టాలపై అవగాహన కల్పిస్తూ మోసాలకు గురికాకుండా చైతన్యపరచవలసిన అవసరం ఉందన్నారు. వినియోగదారులు మోసాలకు గురి అయినట్లయితే ఎక్కడ ఫిర్యాదు చేయాలనే విషయం కూడా స్పష్టంగా తెలియజేయవలసిన అవసరం అధికారులపై ఉందని ఆయన అన్నారు. తూనికలు కొలతల విభాగం అధికారులు విధిగా దుకాణాలను తనిఖీ చేయాలని ఆయన తెలిపారు. సమావేశంలో డిసిఎస్ఓ మోహన్ బాబు, డిఎల్ఎంఓ రియాజ్, కలెక్టరేట్ ఏఓ ఫరీనా ఖాతున్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్‌లో ఘనంగా కాన్సిరాం జయంతి వేడుకలు



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం ముందర బహుజన సమాజ్ పార్టీ స్థాపకులు కాన్షిరాం జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అంతకుముందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేస ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ.. కాన్సిరాం పంజాబ్ నుండి పూణేకు ఉద్యోగం చేసుకోవడానికి రావడం జరిగిందని, ఆయనకు అంబేద్కర్ ఇజం అంటేనే తెలియదన్నారు. ఒకరోజు అంబేద్కర్ జయంతి రోజు ప్రభుత్వం పూణేలో సెలవు ఇవ్వనందుకు కొంతమంది ఆయన రూమ్ మేట్స్ బాధపడడం చూసి ఎందుకు బాధపడుతున్నారని అడిగారని, మన భారత రాజ్యాంగం రాసిన అంబేద్కర్ జయంతి సెలవు ఇవ్వలేదు అని తెలిపారన్నారు. అప్పుడు అంబేద్కర్ రాసిన కుల వివక్ష నిర్మూలన బుక్కు ఒక్కరోజు 36 సార్లు చదివి తన ఇంటికి 25 పేజీల ఉత్తరం రాయడం జరిగింది. అమ్మ, నాన్న నన్ను క్షమించండి నేను ఈ దేశంలో ఉన్న పీడత వర్గాలకు బహుజనులకు మేలు చేయడానికి నా జీవితాన్ని అంకితం చేస్తున్నాను అని ఆ ఉత్తరంలో పేర్కొన్నారన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు సైకిల్ మీద తిరిగి 1984లో బహుజన్ సమాజ్ పార్టీని స్థాపించడం జరిగింది. 1995లో ఉత్తరప్రదేశ్‌లో బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. రిక్షా తొక్కే వాళ్లను, హమాలి వాళ్లను, కూలి వాళ్లను, నిరుపేద ప్రజల్ని ఎమ్మెల్యేలుగా చేసిన ఏకైక నాయకుడు కాన్సిరాం అని గుర్తు చేశారు. ఒక రూపాయి కూడా సంపాదించుకోకుండా తన జీవితాన్ని బహుజనుల కోసం అంకితం చేసిన గొప్ప మేధావి ఆయన గురించి ఎంత చెప్పినా తక్కువే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగల అంబేద్కర్ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నిగులపు లింగన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడగల రాజేష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకే ప్రభాకర్, నిర్మల్ జిల్లా అధ్యక్షులు అడ్డుగా లక్ష్మణ్, ఎంహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు కత్తి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**చట్టం మద్నూర్;** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం లచ్చన్ గ్రామంలో సిసి రోడ్ నిర్మాణం పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం నాడు ప్రారంభించారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మనోహర్ దేశాయ్ మాట్లాడుతూ... జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు సహకారంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఐదు లక్షల నిధులతో సీసీ రోడ్ నిర్మాణం పనులు చేపడుతున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సురేష్, నివర్తి పటేల్ మల్లు పటేల్ గ్రామ ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మాజీ మంత్రి అల్లోల అంతర్మథనం..

- డిసిసి పీఠం ఆశిస్తున్నారా..!
- కారు వైపు కన్నేశారా..?
- కంకారులో కార్యకర్తలు..?









**చట్టం, నిర్మల్** ప్రతినిధిమాజీమంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి లో అంతర్మథనం మొదలైందా.. అంటే అవునని అంటున్నారు సన్నిహిత వర్గానికి చెందిన పలువురు కార్యకర్తలు నాయకులు. మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ధర్నా నేపథ్యంలో నిర్మల్ జిల్లాలో రాజకీయం మరింత వేడెక్కింది. ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేయాల్సిన అవసరం ఏమిటి.. విపక్ష పార్టీల నాయకులు విమర్శలు గుప్పిస్తున్న వేళ మాజీమంత్రి కి ప్లస్సా.. మైనస్సా..? ఇప్పుడు ఇదే నియోజకవర్గ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. కోనేరు కోనప్ప కాంగ్రెస్ పార్టీని వీడి టిఆర్ఎస్ పార్టీలోకి చేరడం లాంఛనంగా పూర్తయింది. కానీ చివరకు కోనప్పతో ఇంద్రకరణ్ రెడ్డి మంతనాలు జరిపి కాంగ్రెస్ పార్టీని వీడకుండా చేశారని చెప్పొచ్చు. ఫామ్ ఆయిల్ ప్రాజెక్ట్ నిర్మాణం కొరకు ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతుల కొరకు ధర్నా చేసి స్థానిక ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పై అనేక విమర్శలు చేసిన విషయం తెలిసిందే. కాగా ప్రతిస్పందనగా ఎమ్మెల్యే సైతం ప్రతి విమర్శలు చేసి ఇద్దరు నేతలు మరోసారి నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారారు. ఇద్దరు నేతల మధ్య విమర్శ ప్రతి విమర్శలతో రాజకీయ దుమారం రేగింది. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీలో కూడా మరింత వేడి రాజేసింది. డిసిసి పీఠం తనకు కావాలని ఆలోచనతోనే ఈ రకమైన విమర్శలు చేస్తున్నారా అనే అంశం తెరపైకి తెచ్చింది. కాగా ఈ ధర్నా కాంగ్రెస్ నాయకులను సైతం ఇరుకున పెట్టే విధంగా చేశారని విమర్శలు కూడా లేక పోలేదు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా కార్యక్రమంలో పాల్గొనకపోవడం, కేవలం మాజీమంత్రి వర్గీయులే ధర్నాలు పాల్గొనడం సైతం చర్చనీయంగా మారింది. డిసిసి అధ్యక్షుడు శ్రీహరి రావు వర్గం అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో కాంగ్రెస్ పార్టీలో మరోసారి వరగ విభేదాలు బయటపడ్డాయని పలువురు చర్చిస్తున్నారు. కాగా మాజీ మంత్రి ఎలాగైనా డీసీసీ పీఠం చేపట్టాలని ఆలోచనతో ఉన్నట్లు తెలుస్తుంది. రాబోయే ఎన్నికల వరకు ఆయన వారసులను ఎమ్మెల్యేగా చూడాలనే ఆలోచనతో ఇప్పటినుండి తన క్యాడర్ కాపాడుకునేందుకు పక్కా ప్లాన్ తోనే ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతున్నారని, తన క్యాడర్ కాపాడుకునేందుకు ఈ రకమైన జిమ్మిక్కులు చేస్తూ కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా మరోసారి రావాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి కొందరు పార్టీ నాయకులు చెబుతున్నారు. ఇప్పటికే నిర్మల్ నియోజకవర్గంలో మూడు వర్గాలు ఏర్పడటమే కాకుండా ఇన్చార్జి మంత్రి సీతక్క సైతం జిల్లాను వదులుకుంటారని, ఎవరు చెప్పిన వినడం లేదని కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నటరాజన్ మీనాక్షితో జరిగిన సమావేశంలో మంత్రి తేల్చి చెప్పారని ప్రచారం చేయడం జరుగుతుంది. నిర్మల్ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీలో విపక్ష పార్టీలపై మాట్లాడే స్థాయి లీడర్ లేకపోవడం ఉన్న లీడర్ కు పదవి లేకపోవడంతోనే ఇంతవరకు ఓపిక పట్టినట్లు, పదవి వస్తే ఎదుటి పార్టీని ఎదుర్కొనే శక్తి కూడా ఉంటుందని ఆలోచనలో ఉన్నారని వినిపిస్తుంది. కాగా ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి ఓటమికి బాధ్యులు ఎవరో సమీక్షించాలని పిసిసి ప్రెసిడెంట్ తో పాటు సీఎం రేవంత్ రెడ్డికి నటరాజ్యం మీనాక్షి సూచించినట్లు తెలిసింది. ఎమ్మెల్సీ ఓటమి సమీక్ష జరిగితే ముందుగా ఏ నియోజకవర్గము నుండి ఎన్ని ఓట్లు వచ్చాయో ఎవరు పనిచేశారు తేలిపోనుంది. అప్పుడే కాంగ్రెస్ పార్టీలో ఎవరికి పదవులు ఉంటాయో ఎవరికి పదవులు పోతాయి తేలనుంది. నాటి ప్రభుత్వంలో పామాయిల్ ప్రాజెక్టు కు శంకుస్థాపన చేసిన మంత్రి మళ్లీ దాని కొరకే ధర్నా చేయడం జిల్లావ్యాప్తంగా చేసిన అంశంగా మారింది. అప్పుడు అధికారంలో అప్పుడు అధికారంలో ఉన్న ఆయనే ఇప్పుడు అధికార పార్టీలో ఉన్నప్పటికీ ప్రాజెక్టు పనులు ప్రారంభం కాకపోవడం పట్ల ఇంద్ర రెడ్డి అసమర్థత కారణం అంటూ బిజెపి నాయకులు మహేశ్వర్ రెడ్డి తీవ్రమైన ఆరోపణలు చేసినప్పటికీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, డిసిసి అధ్యక్షుడు శ్రీహరిరావు ఇప్పటివరకు స్పందించకపోవడం పట్ల పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ మళ్లీ ప్రాజెక్టు రాలేదని అసత్య ప్రచారం ప్రజల్లోకి పోతుందని బాధతో ఇంద్రకరణ్ రెడ్డి ధర్నా చేస్తున్నారని ఆయన అభిమానులు అంటున్నారు. ఏది ఏమైనా నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు తారాస్థాయికి చేరినట్లు చెప్పాలి. ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి కంటే కాంగ్రెస్ పార్టీ ప్రచారం ఎక్కువ చేసి అత్యధికంగా ఖర్చు చేసినప్పటికీ జిల్లా నుండి పార్టీ కి సరైన ఓట్లు పడకపోవడం కాంగ్రెస్ అధిష్టానం సీరియస్ గా ఉందని మళ్లీ స్థానిక సంస్థ ఎన్నికలు ధర్మకోస్తున్న వేళ పార్టీలో సమూల మార్పులు చేస్తారని ప్రచారం ఊపందుకుంది. మరి మార్పులు అంటే డిసిసిని మారుస్తారా.. అని అంశం తెరపైకి వచ్చింది. అదేవిధంగా మరోసారి మాజీ మంత్రి తన వారసురాలుగా తన కోడలు దివ్య రెడ్డిని ఎమ్మెల్యేగా చేయడానికి పావులు కదుపుతున్నట్లు సమాచారం. ఇంత బిజీగా ఉన్న వారంలో రెండుసార్లు మాజీమంత్రి అల్లోల గ్రామ పర్యటనలు ఉండేవని ఇప్పుడు ఆ పరిస్థితి కనిపించడం లేదని పలువురు మాజీ మంత్రి సేవలను గుర్తు చేసుకుంటున్నారు..

**కారుపై కన్నేశారా**

కాగా మాజీ మంత్రి ఇంద్ర రెడ్డి కి కాంగ్రెస్ పార్టీలో సరైన గుర్తింపు దక్కడం లేదని తిరిగి వారు బిఆర్ఎస్ లో చేరే అవకాశాలు మెండుగా ఉన్నాయని అప్పట్లో ప్రచారం సైతం జరిగింది. అందులో భాగంగానే కోనేరు కోనప్ప కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ లో చేరుతున్నట్లు వినిపించినప్పటికీ ఆ వెంటనే మాజీమంత్రి ఇంద్రకరణ్ రెడ్డి కోనేరు కోనప్పతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలవడం, పార్టీని వీడుతున్న అసత్య ఆరోపణలను నమ్మొద్దని పత్రికా ముఖంగా తెలపడం పలు అనుమానాలను రేకెత్తిస్తుంది. కాంగ్రెస్ పార్టీలో సరైన గుర్తింపు ఇవ్వకపోతే వారు తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరడానికి సైతం పావులు కదుపుతున్నట్లు పలువురు రాజకీయ పండితులు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనాప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికల ముందు నిర్మల్ నియోజకవర్గంలో రాజకీయ వేడి రాజుకుంది. మరి మాజీ మంత్రికి జిల్లాలో సరైన గుర్తింపు వస్తుందా.. లేక పార్టీ మారుతారా భవిష్యత్తు నిర్ణయించబోనుంది..

**వెంకగారి భూమయ్య,**
**సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ**
**9848559863**

## క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు



**చట్టం నేరడిగొండ :** నేరడిగొండ మండల వైద్యపురం(వడుర్) క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఆడే గజేందర్ హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొని ఫైనల్ మ్యాచ్‌లో మొదటి బహుమతి 21000/ వడుర్ జట్టు, ద్వితీయ బహుమతి 11000/ముక్రా జట్టు, తృతీయ బహుమతి నేరడిగొండ 5000/ జట్లకి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ గెలుపు ఓటమలు సహజం అని, క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని అన్నారు. చదువు తోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ పోటీలో దాదాపుగా 40 జట్లు పాల్గొన్నాయి అని అందులో వడుర్ జట్టు ప్రథమ స్థానం, ముక్రా జట్టు ద్వితీయ స్థానం, తృతీయ స్థానం నేరడిగొండ జట్టు సాధించడం అభినందించదగ్గ విషయమని పేర్కొన్నారు. వడుర్ గ్రామ పంచాయతీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళల ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని 148 వాహనాల వేలం

- ఎస్పీ కె.నారాయణ రెడ్డి



**చట్ట వికారాబాద్ ప్రతినిధి :** జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో వదిలివేయబడిన/గుర్తు తెలియని 148 వాహనాలను సేకరించి వికారాబాద్‌లోని జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో భద్రపరచడం జరిగింద ఎస్పీ కె.నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ చట్టం 1861లోని సెక్షన్ 26 ప్రకారం ఈ వాహనాలను బహిరంగ వేలం ద్వారా విక్రయించాలని నిర్ణయించాము జరిగింది అని, ఈ వాహనాలలో ఏదైనా వాహనంపై ఎవరికైనా అభ్యంతరం యాజమాన్య హక్కులు లేదా ఆసక్తి ఉంటే, వారు జిల్లా ఎస్పీ కి దరఖాస్తు చేసుకొని, ఈ ప్రకటన విడుదలైన తేదీ నుండి ఒక వారం లోపు వాహనాన్ని క్లెయిమ్ చేసుకోవచ్చు. అలా చేయని పక్షంలో, ఈ వాహనాలను జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం లో 26.03.2025న బహిరంగ వేలం వేయడం జరుగుతుంది అని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి తెలిపారు. మరింత సమాచారం కోసం, వాహనాల వేలం కమిటీ ఛైర్మన్, జిల్లా అదనపు ఎస్పీ టి.వి. హనుమంత్ రావు ని సెల్ నంబర్ 8712670012 ద్వారా సంప్రదించవచ్చు. ఇట్టి వాహనాల వివరాలను జిల్లా పోలీస్ సోషల్ (Facebook, X, Whatsapp) మీడియాలో కూడా అందుబాటులో ఉంటాయి.

## గోదావరి కన్నీరు పెడుతోంది..

- ఒడిసి పట్టిన నీటితో కాళేశ్వరం బ్యారేజీ మహా అద్భుతం...
- కాంగ్రెస్ ప్రభుత్వంలో నీరు లేకుండా చేసింది...



చట్టం పెద్దపల్లి ప్రతినిధి. పెద్దపల్లి జిల్లాలో కాళేశ్వరం బ్యారేజీ మహా అద్భుతం అని కాంగ్రెస్ ప్రభుత్వంలో సరియైన నీరు లేక మాగాని, మెట్ట భూములు రైతాంగం పంటలు పండించేందుకు అరిగోస పడుతున్నారని పెద్దపల్లి జిల్లా బి ఆర్ ఎస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ అన్నారు. శనివారం పెద్దపల్లిలోని తెలంగాణ భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు. ఈనెల 17 తారీకు నుండి 22 వరకు ముగియనున్న మహా పాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యక్రమాన్ని నిర్వహించారు. కాళేశ్వరం నీటితో రాష్ట్ర నలుమూలల కు ఎత్తిపోతల పథకాల ద్వారా చెరువులు, కుంటలు, డ్యాములు నింపడంతో పచ్చని మాగానిలో పంటలు పండించిన రైతన్న ఇప్పుడు అరిగోస పడుతున్నారని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఇప్పుడు గోదావరి కన్నీరు పెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం విశిష్టతను రాష్ట్ర ప్రజల కు తెలిసేందుకు గులాబీ కార్యకర్తలు నడుంబించాలని అన్నారు. చివరి ఆయకట్టు వరకు పారే నీటిని ఇప్పుడు రైతన్న పంటలు పండించడానికి పలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిహార్ నుండి మెట్‌పల్లికి ప్రాంతాల్లో గంజాయి సరఫరా




**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మెట్‌పల్లి పట్టణంలోని శాంతి నగర్ కాలనిలో మధ్యాహ్నం సమయంలో ఓ ఇంటిలో కొంతమంది వ్యక్తులు గంజాయి తాగుతున్నారని శాంతి నగర్ కాలనివాసులు చూసి మాకు సమాచారం ఇవ్వగా నేను, సబ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్, సిబ్బందితో యుక్తంగా శాంతి నగర్ కు వెళ్లగా అచ్చట ఒక ఇంటిలో నలుగురు వ్యక్తులు ఉండగా వారిని పట్టుకొని విచారించగా వారు బీహార్ రాష్ట్రానికి చెందిన రూపేష్ కుమార్, సునీల్ కుమార్, సంతోష్ కుమార్, చోటు కుమార్ అని తెలుపుతూ మేము గత కొన్ని నెలల క్రితం మెట్‌పల్లికి వచ్చి హమాలీ పని చేయుచు శాంతి నగర్ లో ఓక ఇట్లో అద్దెకు ఉంటూ మేము ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో బీహార్ రాష్ట్రము నుండి గంజాయిని తీసుకోని ఇక్కడికి వచ్చి మేము త్రాగుతూ మెట్‌పల్లి, మల్లాపూర్ పరిసర ప్రాంతాలలో చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి 500 రూపాయలకు ఒక ప్యాకెట్ చొప్పున అమ్ముతున్నామని మేము తినడానికి మా యొక్క యజమాని అయిన పసుపు, మొక్కల వ్యాపారి యొక్క అశోక్ లీలాండ్ వెహికల్ లో మెట్‌పల్లి, మల్లాపూర్ ఏరియాలో తిరుగుతూ మధ్యాహ్నం మేము అద్దెకు ఉన్న ఇంటికి వచ్చి గంజాయి తాగావా సై అట్టి వాసన చుట్టుపక్కల వారు చూసి పోలీసులకు తెలియపరచగా పోలీసు వారు వచ్చి మమ్ములను పట్టుకున్నారు బీహార్ నుండి తీసుకువచ్చిన గంజాయిని, మా వద్ద ఉన్న నాలుగు సెల్ ఫోన్ లను అశోక్ లీలాండ్ బండిని స్వాధీనపరుచుకున్నారు అని వారు తెలుపగా నేను పంచనామా రాసి అట్టి గంజాయిని తూకం వేయగా అందాద 450 గ్రాములు కలదు అట్టి గంజాయిని స్వాధీనం చేసుకొని సెల్ ఫోన్లు మోటార్ వెహికల్ ను తీసుకోని నేరస్తులతో సహా పోలీస్ స్టేషన్ కు తీసుకు వచ్చి వారిపై కేసు నమోదు చేసి వారిని రిమాండ్ నిమిత్తము కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు.

## ఎండుతున్న వరి పంటలు



- ఆందోళనలో రేగొండి, కొండాపూర్ రైతులు
- నీళ్లు వదలాలని అడిషనల్ కలెక్టర్ కు వినతి

**చట్ట వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల్ కొండాపూర్, రేగొండి కి చెందిన రైతుల వరి పంటలు నీరు అందక ఎండిపోతున్న విషయంపై స్థానిక జిల్లా అడిషనల్ కలెక్టర్ గారికి CPI (ML) న్యూ డెమోక్రసీ, తెలంగాణ జర్నలిస్టు ఫ్రంట్ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా CPI (ML) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వై మహేందర్ మాట్లాడుతూ కొండాపూర్ చెరువు కింద గల వరి పొలం దాదాపు 200 ఎకరాలలో సాగులో ఉంది. ప్రస్తుతం చెరువులో నీళ్లు లేకపోవడంతో నీరు అందకపోవడంతో సాగులో ఉన్న వరి పొలాలు మొత్తం కూడా ఎండిపోతూ ఉన్నాయి అని పేర్కొనడం జరిగింది దానితోపాటు దాదాపు రెండు గ్రామాల్లో రైతులు ఈ వరుసగు పైన ఆధారపడి జీవన కొనసాగిస్తూ ఉన్నారని ఇప్పుడు వరి పంటకు నీరు అందకపోవడంతో దాదాపు ఈ రెండు వందల ఎకరాల పంట మొత్తం ఎండిపోతుందని పేర్కొనడం జరిగింది. ఈ రెండు గ్రామాల రైతులందరూ ఈ పొలాలపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం రైతులందరూ దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని దయచేసి వెంటనే ఇట్టి సమస్యను పరిష్కరించవలసిందిగా స్థానిక జిల్లా అడిషనల్ కలెక్టర్ కి ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడి రేపటి లోపు సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఒకవేళ సమస్య పరిష్కారం కాకపోతే రెండు గ్రామాల రైతులతో కలిసి CPI (ML) న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని, రైతులకు మద్దతుగా ఉంటామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో POW రాష్ట్ర కార్యదర్శి వై గీత, PDSU జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనివాస్, తెలంగాణ జర్నలిస్ట్ ఫ్రంట్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూర యాదయ్య, PDSU జిల్లా సభ్యులు జైపాల్, జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 1లో అధిక మార్కులు సాధించిన ఉపాధ్యాయునికి ఘన సన్మానం



**చట్టం రెంజల్ :** రెంజల్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న వినోద్ కుమార్ ని శనివారం రెంజల్ మండలం ఎంఈఓ ఆంజనేయులు ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న వినోద్ కుమార్ ఇష్టంతో కష్టపడి పోటీ పరీక్షలో పాల్గొని గ్రూప్ వన్ ఉద్యోగాన్ని అవలంబించడం గొప్ప వరంగా భావిస్తున్నారు. గ్రూప్ వన్ ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించి తోటి ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. గ్రూప్ వన్ ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించడానికి కుటుంబ సభ్యులు, తోటి ఉపాధ్యాయుల సహకారం ఎంతో ఉందని గుర్తు చేశారు. పి ఆర్ టి యు జిల్లా మాజీ అధ్యక్షులు ఇల్తెపు శంకర్ మాట్లాడుతూ. వినోద్ కుమార్ పాఠశాలలో విధులను నిర్వహిస్తూ పోటి పరీక్షలు పాల్గొని గ్రూప్ వన్ లో ఉత్తమ మార్పులు సంపాదించినందుకు అభినందించారు. ఇలాంటి ఇంకెన్నో పోటీ పరీక్షలలో పాల్గొని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిఆర్టియు అధ్యక్షులు సోమలింగం గౌడ్, పి ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్, హెడ్మాస్టర్ ఈశ్వర్, ఉపాధ్యాయులు ఫిరోజ్ కరీం హర్షియా నాజం, రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్, స్వప్న, శంకర్, తదితరులు ఉన్నారు. బిచ్కుంద గ్రామపం

## బిచ్కుంద గ్రామపంచాయతీ లో తై బజార్ వేలం ...



**చట్టం బిచ్కుంద;** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండల కేంద్రంలో ని గ్రామపంచాయతీ తైబజార్ వేళము 2025 26సంవత్సరానికి సంబంధించి 18032025 మంగళవారం నాడు గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించబడును. వేలంలో పాల్గొను సభ్యులు రెండు లక్షల రూపాయలు డిపాజిట్ చెల్లించవలెను మరియు గ్రామ పంచాయతీకి ఎటువంటి తైబజార్ సంబంధించి, మరియు ఇంటి పన్నుకు సంబంధించి ఎటువంటి బకాయిలు ఉండరాదని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు

## నీల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్లు పంపిణీ



**చట్టం రెంజల్ :** రెంజల్ మండలంలోని నీల ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న అమర జలంధర్ గౌడ్ 50వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అమర జలంధర్ గౌడ్ జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇల్తెపు శంకర్ ఆధ్వర్యంలో, అసిస్టెంట్ ఆఫ్ ఎగ్జామినేషన్ కమిషనర్ ఏ విజయభాస్కర్, రైటింగ్ ప్యాడ్లను పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అమర జలంధర్ గౌడ్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, అష్ట ఐశ్వర్యాలతో, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. నా జన్మదిన వేడుకలలో పాల్గొన్న ప్రతి ఉపాధ్యాయులకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు పిఆర్టియు మండల అధ్యక్షులు సోమలింగం గౌడ్, పి ఆర్ టి యు మండల ప్రధాన కార్యదర్శి కిషోర్, ఉపాధ్యాయులు గోలి ప్రకాష్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడు మంచర్ల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు..




**చట్టం శంషాబాద్ :** శంషాబాద్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తెలంగాణ ఉద్యమకారుడు మంచర్ల శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు శనివారం శంషాబాద్ పట్టణంలో ఘనంగా జరిగాయి పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు కేకు కట్ చేయించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో పట్టణ అధ్యక్షులు మంచర్ల మోహన్ రావు, వెంకట్ రెడ్డి, రాజేందర్, గుంటి చరణ్, హనుమంతు, రమేష్, టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నిస్తే సస్పెండా..సస్పెండ్ హేమం..!


- జగదీష్ రెడ్డి ని సస్పెండ్ చేయడం హేయమైన చర్య..
- నిరసిస్తూ జహీరాబాద్ లో బిఆర్ఎస్ నాయకుల ధర్నా..



**చట్టం న్యూస్ జహీరాబాద్:** మాజీ మంత్రి, ప్రస్తుత బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేయడం పట్ల, శనివారం నాడు జహీరాబాద్ లో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన ధర్నా చేయడం జరిగింది. మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్ రెడ్డి ని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేసినందుకు, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామిక వైఖరికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు, అదేవిధంగా స్థానిక శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు పిలుపు మేరకు జహీరాబాద్ నియోజకవర్గం పార్టీ నాయకులు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పేరుకేమో ప్రజాపాలన అని గొప్పలు చెప్పుకొంటూ ఆరు గ్యారంటీలు ఇస్తామని ఇవ్వకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ప్రజల తరఫున మాట్లాడే మా పార్టీ శాసన సభ్యుల గొంతు నొక్కడం ఏమిటి' అని ప్రశ్నించారు. తెలంగాణ శాసనసభలో ప్రజాస్వామ విలువలకు పాతరేస్తూ నిరాధార ఆరోపణలతో బీఆర్ఎస్ శాసన సభ్యుడు జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయటం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనని మాటలు అన్నట్టు ఆరోపించి అబద్ధాల ఆధారంగానే జగదీశ్ రెడ్డి ని కాంగ్రెస్ ప్రభుత్వం సస్పెండ్ చేసిందని మండిపడ్డారు. బడ్జెట్ సమావేశాల్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు సభలో ఉంటే మా ఆటలు సాగవని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమ పార్టీ ఎమ్మెల్యేల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని దెప్పిపొడిచారు.పథకం ప్రకారమే జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ అని విమర్శించారు. 'ప్రశ్నిస్తే కేసులు, అక్రమ అరెస్టులు, సభలో ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే గొంతు నొక్కటం, సస్పెండ్ చేయటం ఇదేనా ప్రజా పాలన?' అని నిలదీశారు సస్పెన్షన్ ను వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయనగర్ లో నేడు స్వీటోన్ షోరూమ్ ప్రారంభం

- హాజరుకానున్న సినీ హీరోయిన్ అనన్య నాగళ్ల




**చట్టం, వనస్థలిపురం :** వనస్థలిపురం డివిజన్ పరిధి సచివాలయ నగర్ లోని రాఘవేంద్ర స్వామి మఠం దగ్గర ఉన్న శ్రీ కన్వెన్షన్ హాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన స్వీటోన్ సంప్రదాయ రుచుల స్వీట్ షోరూమ్ ఇవాళ ఉదయం 10 గంటలకు ప్రారంభం కానుంది. ఈప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ సినీ హీరోయిన్ అనన్య నాగళ్ల హాజరై షాప్ ను ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు ఎన్. శంకర్ నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా 199 రూపాయలకే కిలో స్వీట్ అందిస్తున్నట్లు శంకర్ నారాయణ తెలిపారు. ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శంకర్ నారాయణ సూచించారు.

## కష్టాల్లో ఉన్న ప్రజలకు భరోసానిచ్చే నాయకుడు... ద్రోణవల్లి సతీష్



**చట్టం న్యూస్ బాన్సువాడ :** కష్టాల్లో ఉన్న ప్రజలకు భరోసానిచ్చే నాయకుడు నిరుపేదలకు అండగా నేనున్నానంటూ బీర్కూర్ మండల మాజీ జడ్పిటిసి ద్రోణావల్లి సతీష్ నియోజకవర్గంలో అదర్శంగా నిలుస్తున్నాడు. ఇందులో భాగంగా బీర్కూర్ మండలంలోనీ తిమ్మాపూర్ గ్రామస్తుడు బాలరాజు చారి సతీమణి ఆరోగ్యం బాలేకపోవడంతో తన వంతు సాయం గా ఆదుకోవడానికి మానవతా దృక్పథంతో మల్లాపూర్ గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటి సభ్యులు ద్రోణవల్లి సతీష్ తన వంతుగా సహాయంగా కుటుంబానికి 5000 రూపాయలు నగదును అందజేశారు. తాను అండగా ఉంటారని వారికి మనోధైర్యం కల్పించారు.

## ఫైవ్ స్టార్ ఫైనాన్స్ వేధింపులు.. గుండెపోటుతో వ్యక్తి మృతి..



**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;** ఇంటి రుణం తీసుకున్న వ్యక్తిని ఫైవ్ స్టార్ ఫైనాన్స్ సంస్థ ఉద్యోగులు వేధించడంతో సదరు వ్యక్తి గుండెపోటుతో మృతి చెందాడు. కామారెడ్డి జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామనికి చెందిన చిదుర విఠల్ ఫైవ్ స్టార్ ఫైనాన్స్ లో ఏడేళ్ల క్రితం రూ.7లక్షల రుణం తీసుకున్నాడు. అయితే డబ్బుల విషయంలో ఫైనాన్స్ ఉద్యోగులు తరచూ వేధిస్తుండడంతో విఠల్ తీవ్ర మానసిక ఒత్తిడికి గుయ్యాడు. నాలుగైదు రోజుల క్రితం విఠల్ ఇంటికి వచ్చిన ఫైనాన్స్ ఉద్యోగులు డబ్బులు చెల్లించకపోతే ఇంటిని వేలం వేస్తామని పక్కింటి వారికి చెప్పి వెళ్లిపోయారు. విషయం తెలిసి విఠల్ మరింత ఒత్తిడికి గురికావడంతో గుండెపోటు వచ్చింది. కుటుంబ సభ్యులు అతడిని వెంటనే చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందాడు.విఠల్ ఏడేళ్ల క్రితం రూ.7 లక్షల రుణం తీసుకుంటే ఇంకా రూ. 9లక్షలు కట్టాల్సి ఉందని ఫైనాన్స్ ఉద్యోగులు వేధిస్తున్నారని బాధిత కుటుంబ సభ్యులు రోదిస్తూ తెలిపారు.

## కొనుగోలు కేంద్రాలను పకడ్బందీగా నిర్వహించాలి..




**(చట్టం ప్రతినిధి కామారెడ్డి)** జిల్లా సంఘం కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మోతి రామ్ నాయక్ మాట్లాడుతూ ఇంకా పది రోజుల్లో వరి కొనుగోలు ప్రారంభమవుతున్నాయని గతంలో క్వింటాలకు నాలుగు నుంచి ఐదు కిలోల వరకు తూకంలో రైతులకు మోసం చేసినారు ఎటు ప్రభుత్వాధికారులు రైస్ మిల్లర్లు కలిసి రైతులకు నిండుగా ముంచుతున్నారని అన్నారు .ఈ సంవత్సరం ఈ సీజన్లో కూడా ఇలాగే కొనసాగితే రైతు సంఘం చూస్తూ ఊరుకోదని ప్రతి రైతు సంఘం కార్యకర్తలు కల్లాలను సందర్శించాలని అన్నారు. ఎక్కడైనా తూకంలో మోసం జరిగితే వెంటనే ఎండగట్టాలన్నారు ప్రభుత్వ కార్యాలయాల ముందు ధర్నాకు దిగాలని సూచించారు. సోమవారం రోజున జిల్లా కలెక్టర్లను కూడా వినతి పత్రం ఇస్తామని అన్నారు ఎక్కడికి అక్కడ రైతు సంఘం కార్యకర్తలు రైతుల వెంటబెట్టుకొని రైతులకు మోసం జరగకుండా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఉప్పల సాయిలు, సంజీవ్, కిషన్ నాయక్ వసంతరావు, దశరథం ప్రకాష్ లు పాల్గొన్నారు

## ఘనంగా కాన్సీరామ్ 91వ జయంతి వేడుకలు




**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** బహుజనులకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని బిఎస్పీ నిర్మల్ జిల్లా ఇంచార్జీ జగన్ మోహన్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు దివంగత నేత మాన్యశ్రీ కాన్షీరాం 91వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం జగన్ మోహన్ మాట్లాడుతూ.. మహనీయులైన చత్రపతి మహారాజ్, మహాత్మ జ్యోతిబాపూలే, నారాయణ గురు, పెరియార్ రామస్వామి నాయకర్, డా.అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చిన యోధుడు మాన్యశ్రీ కాన్సీరామ్ ని అన్నారు. రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం అని నిరూపించిన సోషల్ ఇంజనీరింగ్, రాజనీతిజ్ఞుడు మాన్యవర్ కాన్షీరాం అని ఆయన సేవలను కొనియాడారు. ఒక సాదారణ మహిళా మాయావతి ని దేశంలో అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి నాలుగు సార్లు ముఖ్యమంత్రి పీటమెక్కించిన మహోన్నత వ్యక్తిత్వం కలవాడు కాన్సీరామ్ని కోనియాడారు. మండల్ కమిషన్ కొరకు నాటి ప్రధానిపై అల్టిమేట్ జారీ చేసి..43 రోజులు పోరాటం చేసి బీసీలకు రిజర్వేషన్ సాధించిన ఘనత కేవలం కాన్సీరామ్ దని అన్నారు. దేశంలో ఎక్కువ జనాభా ఉన్న బిసిలకు ఒక రాజకీయ పార్టీ ఉండాలని బహుజన్ సమాజ్ పార్టీ పెట్టారని అన్నారు. డా.అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన ఓటు హక్కుతో రాజ్యాధికారం రుచి చూపించి, రాజ్యాధికారం సాధించారని అన్నారు. నేటికి మాన్యవర్ కాన్సీరాం ఆలోచనలు అనుసరణీయమని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాధికారమే అన్ని సమస్యలకు పరిష్కారం అని తెలిపారని ఆ రథాన్ని రాజ్యాధికారం వైపుగా నడిపించిన మహానేత మాన్య కాన్షీరామ్ అని అన్నారు. నేడు బహుజనులకు బెహన్ కుమారి మాయావతి ఆధ్వర్యంలో బడుగుల రాజ్యాధికారం సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షులు మార రాజన్న, జిల్లా ఇంచార్జి నేర రాజన్న, జిల్లా మహిళ కన్వీనర్ లక్ష్మీ యాదవ్, జిల్లా నాయకులు ముత్యం, నాయకులు కొండాపూర్ ముత్యం తదితరులు పాల్గొన్నారు.

## సాటాపూర్ శివారులో వాహనాలు తనిఖీ చేసిన పోలీస్ సిబ్బంది



**చట్టం రెంజల్ :** రెంజల్ మండలంలోని సాటాపూర్ శివారులో ఏఆర్ స్పెషల్ పార్టీ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ద్విచక్ర వాహనాల దారులకు హెల్మెట్, వాహనంకు సంబంధించిన పత్రాలు, వాహనదారునికి లైసెన్సు, వాహనంకు ఇన్సూరెన్స్ సంబంధిత పత్రాలు తనిఖీ చేసి భారీ జరిమానాలను విధించారు. ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో శనివారం సంతలో భాగంగా సాటాపూర్ శివారులో ద్విచక్ర వాహనాలను తనిఖీ చేసి హెల్మెట్ యొక్క ప్రయోజనాల గురించి. వాహనముకు సంబంధించి న ఇన్సూరెన్స్, వాహనం కు సంబంధించిన పత్రాలు, ద్విచక్ర వాహనదారుల లైసెన్స్, ప్రయోజనాల గురించి సలహా సూచనలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శంకర్, ఒడ్డెన్న, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖనిలో మెడికల్ మాఫియా

- కొన్ని మెడికల్ షాపుల్లో జనరిక్ కంపెనీ మందుల అమ్మకాలు
- తక్కువ రేట్లకు అమ్మాల్సిన మందులను ఉన్న రేట్లకే అమ్మి దోచుకుంటున్నారు
- డాక్టర్లకు తెలిసుండే ఈ భాగోతాన్ని మెడికల్ షాప్ వారు నడిపిస్తున్నారా..?
- మెడికల్ మాఫియా బాగోతంపై ప్రత్యేక ఫోకస్



**చట్టం రామగుండం :** గోదావరిఖని పట్టణంలో మెడికల్ షాపుల మాఫియా బాగోతం ఒక్కొక్కటి ఆలస్యంగా వెలుగులోకి వస్తున్న తీరు విశ్వసనీయ సమాచారం. ఈ పట్టణంలో ప్రైవేట్ ఆస్పత్రులు ఆర్.ఎం.పి,పి.ఎం.పి డాక్టర్ల వైద్యశాలను జనరల్ సర్జన్లు స్పెషలిస్టుల ఆస్పత్రులు రోజురోజుకు పెరుగుతూనే వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఒక్క కొత్త ఆసుపత్రి ఏర్పడితే దాని చుట్టూ మూడు నాలుగు మెడికల్ షాపులు ఆవిర్భవిస్తున్నాయి. ఎందుకు ఇంత ఆర్భాటంగా ఆవిర్భావాలు చేస్తున్నారు. అంటే మందుల బాగోతం వాటి వల్ల దోచుకుంటున్న తీరు ఒక ఆసక్తికరంగా మారిందటంలో సంశయం లేదు. మెడికల్ షాపుల్లో మూడు రకాల కేటగిరీల మందులను అమ్మడం సహజంగా జరుగుతుంది అందులో స్టాండర్డ్ మందులు జనరిక్ మందులు పిసిడి మందులు అమ్మకానికి వస్తుంటాయి. ఇందులో ఎమర్జెన్సీ కేసులకు ప్రాణహానితో వచ్చిన కేసులకు స్టాండర్డ్ మందులను వాడాలనేది వైద్య బృందం చెబుతుంది మామూలుగా ఉండే జ్వరాలు కావచ్చు చిన్న చిన్న జబ్బులు కావచ్చు చిన్న చిన్న ప్రమాదాలకు సంబంధించిన సంఘటనలు కావచ్చు వాటికి మాత్రం కొందరు డాక్టర్లు కొన్ని మెడికల్ షాపులతో కుమ్మక్కై ఆ మెడికల్ షాప్ లో ఉండే స్టాండర్డ్ కంపెనీ కాకుండా పి సి డి జనరిక్ మెడికల్ గ్రూపులకు సంబంధించిన మందులు రాయడం బాధితులు ఆ మందులు వాడడం నిర్వాహకులు వాటి ద్వారా వచ్చిన అదనపు సొమ్మును పర్సంటేజీలుగా పంచుకోవడం జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇందులో జనరిక్ మందుల షాపులో ఈ ప్రాంతంలో బాగానే ఉన్నాయి ఈ జనరిక్ మందులను కేంద్ర ప్రభుత్వం వీటికి అనుమతినిచ్చి అమ్ముకోవడానికి లైసెన్సులు ఇవ్వడం జరుగుతుంది.అయితే నిరుపేదలైన బాధితులకు ఈ జనరిక్ మందుల వల్ల బాగా ఉపయోగపడుతుంది ఎందుకంటే జనరిక్ మందులు, మందుల షీట్ పైన ఉండే రేట్లో చాలా తక్కువ రేటుకు అమ్ముతా ఉంటే వాటిని బాధితులు తీసుకొని వాడుతూ వారి జబ్బులను నయం చేసుకుంటున్నారు. దీన్ని కొంతమంది మెడికల్ షాపుల యజమాన్లు ఈ జనరిక్ మందులను ఎక్కువ మొత్తంలో అమ్మకాలకు తీసుకొని వచ్చి వాటిపైన ఉన్న రేటుకి అమ్ముతూ లక్షల రూపాయలు దండుకుంటున్నారనేది జరుగుతున్న సమాచారం. ఇందులో కొందరు డాక్టర్లు కూడా జనరిక్ మందులకు సంబంధించిన చిట్టిలే రాసి ఇవ్వడంతో దానిపైన ఉన్న మందులు వీళ్ళు ఇచ్చే మందులు ఒక్కటే అని భావించిన బాధితులు వాటిని పూర్తి రేటుకు తీసుకొని తెలియని స్థితిలో వాడుకుంటున్నారు. ఇది ఆ మెడికల్ షాపులకు పెద్ద మొత్తంలో సొమ్ము చేసుకోవడానికి బాహాటంగా సంపాదించుకుంటున్నారు. కొంతమంది జనరల్ సర్జన్లు స్పెషలిస్టులు మాత్రం రోగులకు శాశ్వతంగా అనారోగ్యానికి గురి కాకుండా స్టాండర్డ్ మందులని రాసిస్తే మెడికల్ షాప్ వారు మాత్రం అదే పేరుతో ఉండే జనరిక్ మందులకు సంబంధించిన లేదా,పి సి డి కి సంబంధించిన మందులను ఇస్తూ వారిని మోసగిస్తున్నట్టు కూడా సమాచారం.ఈ విషయంలో కొందరు డాక్టర్లు కూడా కొన్ని మెడికల్ షాప్ లో యాజమాన్లను మందలించినట్లు కూడా విశ్వసనీయం సమాచారం. ఇక ఆర్.ఎం.పి,పి.ఎం.పి డాక్టర్లు మాత్రం కేటగిరీకి సంబంధించిన మందులను రాయకుండా పిసిడి అలాగే ఎక్కువగా జనరిక్ కేటగిరికి సంబంధించిన మందులనే వారు రాస్తూ ఇటు మెడికల్ షాప్ ల ద్వారా అటు యజమానుల ద్వారా సొమ్ము చేసుకుంటున్న సంఘటనలు కూడా ఎన్నో ఉన్నాయి అంటూ కొన్ని స్వచ్ఛంద సంస్థల నాయకులు బాహాటంగా చర్చిస్తున్నారు. ఏది ఏమైనా ఈ మూడు రకాల కేటగిరీలలో మెడికల్ డిపార్ట్మెంట్ కు సంబంధించిన అధికారులు ఆకస్మిక తనిఖీలు చేసి ఈ మెడికల్ మాఫియా భాగోతాలకు అడ్డుకట్ట వేయాలని మేధావులు కోరుతున్నారు. కాగా ఆకస్మిక తనిఖీలకు వచ్చిన డ్రగ్ ఇన్స్పెక్టర్లకు కూడా ఈ మెడికల్ మాఫియా భాగోతంలో వారికి పర్సంటేజ్ కూడా ఉంటుందా? అని మేధావులు మెడికల్ డిపార్ట్మెంట్కు సంబంధించిన వారు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా ఈ మాఫియా బాగోతం శృతి మించక ముందే ఇక్కడ ఉండే స్వచ్ఛంద సంస్థల నాయకులు యువకులు వీటిపై ఉద్యమాలు చేపట్టకముందే డ్రగ్స్ ఇన్స్పెక్టర్ స్పందిస్తే బాగుంటుంది అనేది ఇక్కడ వాడివేడిగా చర్చ సాగుతుంది. ఈ మెడికల్ మాఫియా బాగోతంపై మరో సంచికలో పూర్తి వివరాలు తో......

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్ష ఫ్యాడ్లు, పెన్నుల పంపిణీ




**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మేట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెట్పల్లి జిల్లా పరిషత్ బాలుర ప్రాథమిక పాఠశాల లో 10 వ తరగతి చదువుతున్న 55 మంది విద్యార్థులకు పెన్నులు, పరీక్ష ఫ్యాడ్లు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇల్లేందుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సంవత్సరం బాలికల పాఠశాలలో పరీక్ష ఫ్యాడ్ లు, పెన్నులు మూడు రోజుల క్రితం అందజేయడం జరిగిందన్నారు. ఈరోజు విద్యార్థులకు పంపిణి చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు పెన్నులు పరీక్ష ఫ్యాడ్ లు లయన్స్ క్లబ్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఇవే కాకుండా లయన్స్ క్లబ్ ఎండాకాలం, వానకాలం, చలికాలంలో దుప్పట్లు, వర్షపు గొడుగులు పంపిణీ కార్యక్రమం ఉచిత కంటి శిబిరాలు గుండె సంబందించిన చికిత్స శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అలాగే పేదల సేవల్లో లయన్స్ క్లబ్ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇల్లేందుల శ్రీనివాస్, సెక్రటరీ గుండా రాజేష్, క్యాషియర్ నాంపల్లి వేణుగోపాల్, మహాజన శివకుమార్, కటుకం రాజేష్, ఇల్లేందుల వెంకటేశ్వర్లు, మగ్రి భాస్కర్, వేల్మల శ్రీనివాసరావు, చర్లపల్లి అరుణ్ దీప్ గౌడ్, హెచ్ఎం కే నారాయణ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ఆత్మహత్యకు పాల్పడుతున్న మహిళను కాపాడిన పోలీసులు



**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా బైంసా మండల కేంద్రంలోని స్థానిక గడ్డనవాగు సమీపాన ఓ మహిళా ఆత్మహత్యకు పాల్పడుతుండగా గస్తీలో భాగంగా మహిళా కానిస్టేబుళ్లు ఆమెను కాపాడారు. ఈ నేపథ్యంలో నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జానికి షర్మిల మహిళా శక్తి అనే నూతన పథకంతో ప్రవేశపెట్టగా ఒకరోజు మహిళలు విధి నిర్వహణలో భాగంగా వారు కూడా పురుషులకు మేము సైతం అంటూ విధులు నిర్వహించగా భైంసా లోని బోయి గల్లి కి చెందిన టాండ్రోళ్ళ రుక్మిణిని భర్తపోశెట్టీ కొడుతున్నాడని గడ్డెన్న ప్రాజెక్టులో దుకుతుండగా అటువైపుగా వెళ్తున్న బ్లూ కోర్టు వెహికల్ వాచ్మెన్ అశోక్ కాల్ చేయడంతో ఆమెను ఆపటం జరిగినది blue colt ki సమాచారం వచ్చి రక్షించడం జరిగింది. భైంసా లోని బోయి గల్లి కి చెందిన కొడుతున్నదని గడ్డెన్న ప్రాజెక్టులో దుకుతుండగా అటువైపుగా వెళ్తున్నాకు వాచ్మెన్ అశోక్ చరవాణి ద్వారా భైంసా పోలీసులకు తెలపడంతో వారు నేరుగా బ్లూకోట్ టీంను సంప్రదించారు. సంఘటన స్థలానికి చేరుకొని బ్లూకోట్ టీం ఆమెను రక్షించి పోలీసులకు అప్పగించారు. అనంతరం స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## ఘనంగా సంస్కార్ పాఠశాల వార్షికోత్సవం




**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా భైంసా పట్టణ కేంద్రంలో సంస్కార్ స్కూల్ డే పోసిటివ్ పేరెంటింగ్ సెమినార్ శనివారం విజయవంతంగా నిర్వహించారు. భైంసా పట్టణంలోని బృందావన్ గార్డెన్స్ లో సంస్కార్ స్కూల్ డే మరియు పోసిటివ్ పేరెంటింగ్ సెమినార్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముదోల్ ఎమ్మెల్యే పవార్ రామరావు పాటిల్ ముఖ్య అతిథిగా హాజరై, తల్లిదండ్రులకు విలువైన సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు మంచి సంస్కారం నేర్పాలని, మొబైల్ ఫోన్లు అందించకూడదని, ఇంట్లో టీవీ చూడకూడదని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లల భవిష్యత్తు మెరుగుపడేలా క్రమశిక్షణ, నైపుణ్యాలు నేర్పించాలి అని పేర్కొన్నారు. సైకాలజిస్ట్ శ్రీహరి తిరునగరి "శాండ్విచ్ పేరెంటింగ్" అనే కాన్సెప్ట్ను వివరించి, తల్లిదండ్రులు పిల్లలతో ఎప్పుడు కఠినంగా ఉండాలి, ఎప్పుడు ప్రేమతో మెలగాలి అనే విషయాన్ని వివరించారు. 21వ శతాబ్దపు స్కిల్స్ నేర్పించడం ఎంత ముఖ్యమో తెలిపారు. కార్యక్రమంలో భైంసా మండల విద్యాధికారి సుభాష్, భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ షిండే ఆనంద్ రావు పటేల్ పాల్గొని విద్యార్థుల భవిష్యత్తు రూపకల్పనలో తల్లిదండ్రుల పాత్రపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ వాడేకర్ లక్ష్మణ్, నరహరి నాయక్, విశ్వక్ సెన్, సప పండరి (హ్యూమన్ రైట్స్ ఉత్తర తెలంగాణ చైర్మన్), విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సెమినార్ తల్లిదండ్రులకు, విద్యార్థులకు విలువైన మార్గదర్శనం ఇచ్చిందని నిర్వాహకులు తెలిపారు.

## నారీ శక్తి ప్రజలకు స్ఫూర్తి : ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నారి శక్తి ప్రజలకు స్ఫూర్తి అనే నినాదంతో నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల వినూత్న కార్యక్రమం చేపట్టారు.ఈ నేపథ్యంలో నారిశక్తి అనే నినాదంతో జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల సారథ్యంలో మహిళా పోలీసులు నారీ శక్తి అనే ఒక కొత్త కార్యక్రమం ఏర్పాటు చేయడంతో దానిలో భాగంగా నిర్మల్ జిల్లాలో ఉన్న మహిళా కానిస్టేబుల్స్ అందరూ వారి వారి పరిధిలో గస్తీ విధులు నిర్వహిస్తూ డ్రింక్ అండ్ డ్రైవ్, వెహికల్ చెకింగ్, 100 డైల్ కాల్స్, గ్రామాల్లో ఉన్న గ్రామస్తులతో గంజాయి, సైబర్ నేరగాళ్లు వంటి వాటిపై అవగాహన కార్యక్రమాలు కల్పిస్తూ మీకు ఎటువంటి సమస్యలు ఉన్న మేమున్నామంటూ ఆ గ్రామస్తులకు భరోసా కల్పించారు. ముఖ్యంగా ఈ కార్యక్రమాలన్నీ జిల్లా ఏఎస్పిలు అవినాశ్ కుమార్, రాజేష్ మీనా, బ్లూ కోర్ టీం వెంట పర్యవేక్షించారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఏనుగు రవీందర్ రెడ్డి



**చట్టం కామారెడ్డి ప్రతినిధి;** బాన్సువాడ ఇబ్రహీంపేట్ గ్రామంలో బాన్సువాడ మార్కెట్ కమిటీ చైర్మన్ మంత్రి అంజవ్వ గణేష్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతియుతంగా రంజాన్ మాసం జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పట్లోళ్ల దేవేందర్ రెడ్డి మాలెపు వెంకట్ రెడ్డి ఎలమంచిలి శ్రీనివాస్ పాత బాలకృష్ణ మాజీ జెడ్పిటిసి కొత్తకొండ భాస్కర్ ప్రతాప్ సింగ్ నందు పటేల్ కిషోర్ యాదవ్ దడిగి హైమద్ అంజద్ ఖాన్ రఫీ బండిపెద్ద సాయిలు మహబూబ్, మంజూరు, హర్షత్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని పలు ప్రాంతాల్లో నీటి సరఫరా నిలిపివేత

**చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** సిరిసిల్ల లోని 120ఎంఎల్డి నీటి శుద్ధి కేంద్రంలోని త్రాగు నీటి పంప్ హౌస్లో పంపుల మరమత్తు కొరకు ఈ నెల 16న ప్లాంట్ నిలిపివేయడం జరుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేఖర్ రెడ్డి నేడొక ప్రకటనలో తెలిపారు. అందువలన సిరిసిల్ల, వేములవాడ, చొప్పదండి నియోజకవర్గంలోని పలు గ్రామాలకు అదేవిధంగా చొప్ప దండి మున్సిపాలిటీకి నీటి సరఫరా జరగదని తెలిపారు. ఈ నెల 17.03.2025 (సోమవారం) రోజున తిరిగి మిషన్ భగీరథ నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని తెలిపారు. అంతవరకు గ్రామాలలో, మున్సిపాలిటీలో ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏనుగు రవీందర్ రెడ్డి



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** రిసెప్షన్ విందులో పాల్గొన్న బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి నస్రుల్లాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రసాద్ బాబు మేనకోడలు కాంగ్రెస్ పార్టీ నాయకులు నాదెళ్ల రమేష్ కుమారుని రిసెప్షన్ జిఆర్ఆర్ కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించారు విందులో పాల్గొన్నా ఏనుగు రవీందర్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పట్లోళ్ల దేవేందర్ రెడ్డి మాలెపు వెంకట్ రెడ్డి ఎలమంచిలి శ్రీనివాస్ పాత బాలకృష్ణ మాజీ జెడ్పిటిసి కొత్తకొండ భాస్కర్ ప్రతాప్ సింగ్ నందు పటేల్ కిషోర్ యాదవ్ అంజద్ ఖాన్ రఫీ బండిపెద్ద సాయిలు దడిగి హైమద్ మహబూబ్ మంజూరు హర్షత్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు

## ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**చట్టం, బోధన్ :** రిటైర్డ్ అయిన ఉద్యోగస్తులకు వెంటనే వారి బెనిఫిట్స్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17,18 రెండు రోజుల పాటు నిజామాబాద్ పాత కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా నాయకులు రమేష్ బాబు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో శనివారం నాయకులు నవీపేట్ మండల కేంద్రం, అభంగపట్నం గ్రామంలో సెక్టార్ సమావేశాన్ని నిర్వహించి ధర్నాకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ ధర్నా కార్యక్రమానికి రిటైర్డ్ అయిన ఉద్యోగస్తులు, ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు శంకర్ గౌడ్, నాయక్ వాడి శ్రీనివాస్, డిచ్ పల్లి ప్రాజెక్టు అధ్యక్షురాలు శివరాజమ్మ, సెక్టార్ టీచర్స్ సుజాత, మాధవి, రిటైర్డ్ ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
@ChattamTV
ఆదివారం
16.03.2025


# యువత, మహిళలు స్వయం ఉపాధి, ఉద్యోగ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా అధికారులు తోడ్పడాలి

▶ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**చట్టం/పరకాల :** పరకాల నియోజకవర్గ యువత, మహిళలు స్వయం ఉపాధి, ఉద్యోగ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా అధికారులు తోడ్పడాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పరకాల నియోజకవర్గం పరిధిలోని కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, ట్రైనింగ్ సెంటర్, పాల డెయిరీల ఏర్పాటు, పరకాల నియోజకవర్గ నిరుద్యోగ యువతీయువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే జాబ్ మేళా నిర్వహణ పై హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద,వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మహిళలకు ఇస్తున్న కుట్టు శిక్షణ కార్యక్రమం, ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు సంబంధించిన అంశాలను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను ఎమ్మెల్యేకు వివరించారు. టెక్స్టైల్ పార్క్, పాల డెయిరీ కి సంబంధించిన వివరాలను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కౌసల్య దేవి ఎమ్మెల్యేకు తెలియజేశారు.టెక్స్టైల్ పార్క్, పాల డెయిరీల ఏర్పాటు, జాబ్ మేళా తదితర అంశాలపై కలెక్టర్లు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే గచర్చించారు. ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు, యువత సంక్షేమం కోసం చేపడుతున్న వివిధ కార్యక్రమాలలో ఎన్నారైల భాగస్వామ్యమయ్యేలా కలెక్టర్లు కృషి చేయాలన్నారు. మహిళలు, యువత ఉపాధి సాధించేలా అధికారులు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. సబ్సిడీ పథకాలు అందేలా సమన్వయంతో చర్యలు చెపడదామన్నారు. రైతులతో ఏర్పాటు చేసిన సొసైటీ లు పాడి రంగంలో రాణించే విధంగా పాల డెయిరీల ఏర్పాటు చేయడానికి ముందస్తుగా స్ఫూర్తిగా నిలుస్తున్న ముల్కనూర్ సొసైటీ లో శిక్షణ కార్యక్రమం నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమాల రూపకల్పనకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఒక్కో బ్యాచ్ కు రెండు రోజుల పాటు ఇచ్చే శిక్షణలో సొసైటీ నిర్వహణ కు సంబంధించిన వివిధ అంశాల పై రైతు సొసైటీ సభ్యులకు అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. డెయిరీల ఏర్పాటు కు అనువైన స్థలాలను వెంటనే గుర్తించాలని, అందుకు సంబంధించిన ప్రక్రియ ను పూర్తి చేయాలన్నారు. పాడీలో కొత్త రైతులను ప్రోత్సహించేవిధంగా గుర్తించాలన్నారు. ఆ బాధ్యత ను ఏపీఎంలకు అప్పగించాలన్నారు. రైతులకు వివిధ రకాల ప్రోత్సాహకాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్నాయని, వాటిని రైతులకు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. వచ్చే నెల నాలుగవ తేదీన దామెర మండలానికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు హాజరవుతున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో చిన్న తరహా పరిశ్రమల స్థాపన ఉన్న అవకాశాలను అధికారులు పరిశీలించాలని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు లభించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటి వరకూ దాదాపుగా 3వేల 500మంది ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం నమోదై ఉన్నారని, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఏప్రిల్ 4వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, ఇందుకు 50 వరకు వివిధ సంస్థలు, కంపెనీలు వస్తున్నాయన్నారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ యువత సద్వినియోగం చేసుకునేలా అధికారులు తోడ్పాటు అందించాలన్నారు.

## అంగన్వాడి కేంద్రాల ద్వారా మాత శిశు సంరక్షణ



**చట్టం / పరకాల :** అంగన్వాడి కేంద్రాల ద్వారా గ్రామాల్లో క్షేత్రస్థాయిలో మత శిశు సంరక్షణ చేపట్టడం జరుగుతుందని ఐసిడిఎస్ జగ్గయ్యపేట సెక్టార్ సూపర్వైజర్ రమాదేవి అన్నారు. గోరుకొత్తపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ రుద్రారపు ప్రియాంక ఆధ్వర్యంలో గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ద్వారా పూర్వ ప్రాథమిక విద్య అందించడంతో పాటు గర్భిణీ బాలింతలకు, మూడు సంవత్సరాలలోపు చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడి ద్వారా అందించే సేవలను సద్వినియోగం చేసుకునే మహిళలు చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని, గ్రామంలోని ప్రతి లబ్ధిదారులు అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయా స్వప్న, గ్రామస్తులు రజిత,శిరీష, వర్షిత, శ్రావ్య, స్వప్న కిశోర బాలికలు ప్రియాంక,బేబీ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**చట్టం, ముధోల్ :** నిర్మల్ జిల్లా ముధోని నియోజకవర్గం పలు మండలాల్లో మాయా గ్రామాలలోని బాధిత కుటుంబాలను స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పరామర్శించారు. బాసర మండల పరిధిలోని బిద్రెల్లి గ్రామానికి చెందిన చెన్గాడి పోతన్న పటేల్, అనూష బాయి, సంపత్ పటేల్, జునుగే మారుతి పటేల్, దోనుగే, ముధోల్ మండలంలోని తరోడ గ్రామానికి చెందిన ముద్దుకుంటా సాయగౌడ్, భైంసా పట్టణానికి చెందిన 23వ వార్డ్ బీజేపీ తాజా మాజీ కౌన్సిలర్ వడ్నపు రాజేశ్వర్, గ్రామలలో ఇటీవలే స్వర్గస్తులైన పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం స్థానిక కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి తెలిపి వారికి మనోధైర్యాన్ని అందించి మీ వెంట నేనుంటా అంటూ స్వర్గస్తులైన మధుర జ్ఞాపకాలను నెంబర్ వేస్తూ కుటుంబ సభ్యులను ఓదార్చారు. వీరి వెంట పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ బాధితులకు చెక్కుల పంపిణీ



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** అనారోగ్యం,ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఉపశమనం కలిగిస్తుందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో 24 మంది లబ్ధిదారులకు రూ. 20 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ తాను పేదలకు అండగా ఉంటానన్నారు. పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ఆదుకుంటూనే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావు, గ్రంథాలయ ఛైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పండ్ల రాజు, మాజీ కౌన్సిలర్ జూలూరి సుధాకర్, నాయకులు పాల్గొన్నారు.

## 4వ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ నిరసన దీక్ష



**చట్టం: శంకరపట్నం :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాలమేరకు ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు గ్రూప్ 1 గ్రూప్ 2గ్రూప్ 3 లతో పాటు అన్ని రకాల ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ,శనివారం ఎమ్మార్పీఎస్ శంకరపట్నం మండల అధ్యక్షుడు కనుకుంట్ల శ్రీనివాస్ మాధిగ ఆధ్వర్యంలో 4వ రోజుకు నిరసన దీక్షలు చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ అమలయ్యే అంతవరకు నిరసన దీక్షలు చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఇజం వెంకటస్వామి, రుద్రారం రామచంద్రం, సీనియర్ నాయకులు కనకం శంకర్, దాసారపు భద్రయ్య, మేకల కుమార్, సముద్రాల సంపత్, అంతడుపుల సతీష్, ఆడెపు బిక్షపతి, కలకోట సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**చట్టం, భైంసా :** భైంసా పట్టణంలోని బట్టిగల్లిలో సోమవారం వడ్నప్ రాజేశ్వర్ మాజీ కౌన్సిలర్ ఇటీవల అనారోగ్యం మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి మీ వెంట నేనుంటా అంటూ మీకు కావాల్సిన ఆర్థిక సాయం ఎల్లప్పుడూ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ చంద్రే, మాజీ మాజీ బోజరాం పటేల్, చట్ల సాయినాథ్, వెంకట్ రావు తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికీ ఉచితముగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడును

**చట్టం /పరకాల :** పరకాల పట్టణ మరియు పరిసర గ్రామాల ప్రజలకు తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ శాఖ (లేబర్ డిపార్ట్మెంట్) వారి నేతృత్వంలో సి.ఎస్. సి హెల్త్ కేర్ అండ్ వెల్నెస్ సర్వీసెస్ వారు పరకాల స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, (పోలీసు స్టేషను ఎదురుగా ) నందు ఆదివారం 16' మార్చి 2025 రోజున ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు సీ ఎస్ సీ హెల్త్ కేర్ డివిజన్ మేనేజర్ వద్ధి హరీష్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతు, పట్టణం/గ్రామాలలో లేబర్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికీ బీపీ,షుగర్,థైరాయిడ్, లివర్,కిడ్నీ, కాల్షియమ్, యురిక్ యాసిడ్ (కీళ్లనొప్పులు), రక్త ముత్ర పరీక్షలు,అన్ని రకాల వైరస్ టెస్ట్ మొదలగు 130 రకాల వైద్య ఆరోగ్య పరీక్షలు ఉచితముగా నిర్వహించి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ ఉండే హెల్త్ స్క్రీనింగ్ కార్డు అందచేయబడును అని వారు తెలిపారు. ఈ కార్యక్రమం ఆదివారం 16'మార్చి ,ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పరకాల పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో నిర్వచించడం జరుగుతోంది, కావున లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు మీ ఆధార్ కార్డు మరియు లేబర్ కార్డు తీసుకువచ్చే ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు అని అన్నారు. ఒక వేల మీకు లేబర్ కార్డు ఉండి సమయానికి అందుబాటులో లేకపోతే ఆధార్ కార్డు ద్వారా కూడా ఈ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవచ్చు అని తెలిపారు.

## సాయుధ దళ పోలీసుల పాత్ర కీలకం..

**జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర..**



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** శాంతి భద్రతల పరిరక్షణలో సాయుధ దళ పోలీసుల పాత్ర కీలకమని ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో "దర్బార్" కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ స్పెషల్ పార్టీ, యాంటీ సెక్షన్, ఎస్కార్ట్, పీఎస్వోన్ బీడీ టీమ్స్, డాగ్ స్క్వాడ్, సాయుధ సిబ్బంది, అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పోలీసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సమస్యల పరిష్కారాన జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ఎస్పీ తెలిపారు.జిల్లాలో సాయుధ దళ పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. సిబ్బంది విధులను చక్కగా నిర్వహించడంతో పాటు ఆరోగ్యం, కుటుంబ సభ్యుల సంక్షేమంపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు. పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని, బాధ్యతగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ నరసింహా రెడ్డి, సాయుధ దళ డీఎస్పీ యాకూబ్ రెడ్డి, ఆర్ఎ సంతోష్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య, సాయుధ దళ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## కుళ్లు రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్

▶ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ హేయమైన చర్య

▶ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈరోజు మండల పట్టణ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పత్రిక విలేకరులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్, మాజీ జిల్లా సమన్వయ సమితి అధ్యక్షుడు చీటి వెంకట్ రావు మాట్లాడుతూ ఇటీవల శాసన సభ ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి ని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ ఈ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి సస్పెండ్ యావత్ తెలంగాణ పక్షాన ప్రజల గొంతు వినిపించే తరుణంలో కాంగ్రెస్ చేసే కుళ్ళు రాజకీయాలకు నిదర్శనం గా కాంగ్రెస్ పార్టీ తొత్తుగా స్పీకర్ వ్యవహరించడం సబబు కాదని, తెలంగాణ వాదనను నాలుగు కోట్ల ప్రజల పక్షాన వినిపించే గొంతులను ఈ విధంగా సస్పెండ్ చేయడం విడ్డురం ఇటువంటి చరిత్ర కాంగ్రెస్ కు చెల్లిందని ఇకనైనా ఇటువంటి తీరును మానుకోవాలని డిమాండ్ చేశారు సస్పెన్షన్ ను వెనుకకు తీసుకోవాలని లేని సందర్భంలో యావత్ తెలంగాణ ఉద్యమం మరింత తీవ్రం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, యువజన నాయకులు, బీఆర్ఎస్ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణ ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపట్టాలి



**చట్టం న్యూస్ జహీరాబాద్ :** ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని త్వరగా అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ జహీరాబాద్ తహసీల్దార్ కార్యాలయం ముందు న్యాల్కల్ మండల ఇంచార్జి జైరాజ్ మాదిగ, జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఉల్లాస్ మాదిగ సమన్వయంతో 4వ రోజు దీక్షను మాదిగ జర్నలిస్ట్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్, రత్నం దీక్ష సాక్షి న్యూస్ ఎడిటర్, నర్సింములు, పెన్ గన్ ఎడిటర్, జగన్ చట్టం న్యూస్ రిపోర్టర ్ పూల మాలలు వేసి దీక్షను ప్రారంభించారు. అనంతరం అబ్రహం మాదిగ ఎమ్మెఎస్పీ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ లేకుండా ఉద్యోగాలు భర్తీ చేస్తే ఎస్సీ ఉద్యోగాలన్ని మాలలకే చెందుతాయని అన్నారు. ఎస్సీలలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఎస్సీ వర్గీకరణ లేకపోవడం వల్ల గత 70 ఏళ్లుగా ఉద్యోగ నియామకాల్లో తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. ఈ అన్యాయాన్ని గుర్తించే సుప్రీం కోర్టు అత్యున్నత రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ బలపరుస్తూ చారిత్రక తీర్పును ఇచ్చిందని తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత కూడా రాష్ట్ర ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేయాలని ప్రయత్నించడం దారుణమని అన్నారు. మార్చి 17న ఎస్సీ వర్గీకరణ చట్టం అసెంబ్లీలో పెడతామని ప్రకటించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అప్పటి వరకు ఉద్యోగ పరీక్షల ఫలితాలు నిలిపివేస్తే ఏమైంది అని ప్రశ్నించారు. వెంటనే ఎస్సీ వర్గీకరణ చట్టం అసెంబ్లీలో ఆమోదించడంతో పాటు త్వరగా అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

## ప్రతాప రామకృష్ణ, రెడ్డబోయిన గోపిని సన్మానం



**చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా సీనియర్ నాయకులు ప్రతాప రామకృష్ణ, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపిని బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల తిరుపతి వేములవాడ రూరల్ మండల సీనియర్ నాయకులు కార్యకర్తలతో కలసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జక్కుల తిరుపతి మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి మీ సహకారంతో శక్తికి మించి పనిచేస్తామని.. రేపు సిరిసిల్ల పట్టణంలో జరగబోయే బీజేపీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరువుతారని తెలిపారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ బీజేపీ నాయకులు ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వేములవాడ రూరల్ మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించాలి

▶ కలెక్టర్ అభిలాష అభినవ్



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యాభోదన చేసేలా రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శనివారం నిర్మల్ గ్రామీణ మండలం మేడిపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి ఏఐ ఆధారిత కంప్యూటర్ ల్యాబ్ ను కలెక్టర్ ప్రారంభించారు. విద్యార్థులకు కృత్రిమ మేధస్సు (AI) ద్వారా ప్రాథమిక స్థాయిలో చదవడం, రాయడం, గణితం సబ్జెక్టుల నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యతా ప్రమాణాలతో విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రాజెక్టులో భాగంగా నిర్మల్ జిల్లాలో 16 ప్రభుత్వ పాఠశాలలలో ఏఐ ఆధారిత కంప్యూటర్ ల్యాబ్ లను ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. 3 నుండి 5వ తరగతి విద్యార్థులకు AI ఆధారిత విద్యా యాప్‌లు, ప్లాట్‌ఫామ్‌లు ప్రతి విద్యార్థి అభ్యాస స్థాయిని గుర్తించి, మెరుగుపరిచేందుకు ప్రత్యేక పాటాలను సూచిస్తాయని తెలిపారు. AI ఆధారిత యాప్‌లు కథలు, వీడియోలు, ఆటల ద్వారా పిల్లలలో చదవడం, లెక్కించడం మీద ఆసక్తిని పెంచుతాయని, కృత్రిమ మేధస్సును వినియోగించుకుని, ప్రతి విద్యార్థి ప్రాథమిక విద్యలో నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని కోరారు. ప్రతి విద్యార్థి ఆరోగ్య, విద్యా, ఎదుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతిరోజు మెనూ ప్రకారం నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు, తహసిల్దార్ సంతోష్, ఎంపీడీవో గజేందర్, విద్యాశాఖ అధికారులు సలోని, ప్రవీణ్, లింబాద్రి, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు నాగరాజు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు కేటాయించాలని తహశీల్దార్‌కు వినతి



**చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన వేములవాడలో గత పదేళ్లుగా పని చేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు లేవు. గత పదేళ్లుగా వివిధ పత్రికలలో పని చేస్తూ అక్రిడిటేషన్లు ఐడీ కార్డులు కలిగివున్నారు. మరి కొంతమంది గతంలో అక్రెడిటేషన్లు కలిగివుండి ప్రస్తుతం అక్రిడిటేషన్లు లేవు. అయినప్పటికీ పత్రికా సంస్థల ఐడీ కార్డులతో పాత్రికేయ వృత్తిలో చాలా కాలం నుండి కొనసాగుతున్నారు. కావున వేములవాడలో ఇప్పటి వరకు ఇళ్ల స్థలాలు రాని సుమారు మరికొంతమంది జర్నలిస్టుల కోసం ప్రభుత్వ భూమిని పంపిణీ చేయాల్సిందిగా కోరుచున్నాము. ఈ జర్నలిస్టులందరూ తగిన ఆర్థిక స్థోమత కలిగిన వారు కాకపోవడంతో పాటు చిన్న పత్రికల పాత్రికేయులుగా ఉంటూ స్వంత స్థలం లేక స్వంత ఇంటిని కూడా నిర్మించుకోలేక అద్దె ఇళ్లలో ఉంటూ జీవిస్తున్నారు. ఈ విషయాన్ని తమరు గుర్తించి వారందరికీ అక్రిడిటేషన్ కార్డులతో సంబంధం లేకుండా ఇంటి నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా టియుజెఐ అధ్యక్షుడు కొల్లూరి శ్రీనివాస్, వేములవాడ ఎన్యుజెఐ అధ్యక్షుడు కోడం కనకయ్య, ఏనుగుల శ్రీనివాస్, దూస రాజేందర్, చిలుక దేవదాస్, గున్నాల నరేష్, గుడిసె హరీష్, నుక సంతోష్, చిట్టిమల్ల చంద్రశేఖర్, నర్సింగోజు రామ్ కిషన్, కోలగాని చందు, రాగుల రాంప్రసాద్, జక్కుల మహేష్, కార్తీక్, చౌటుపల్లి వేణు, కోడం సురేష్, సుల్తాన్, శేఖర్, చందనం ప్రవీణ్, నరసయ్య, చిలుక బాబు, తాటిపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తు క్రమబద్ధీకరణకు రిజిస్ట్రేషన్



**చట్టం, నిర్మల్:** ప్రతినిధి నిర్మల్ జిల్లాలోని ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ లేఔట్స్ రిజిస్ట్రేషన్ లను త్వరగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్ఆర్ఎస్ (లే అవుట్ల క్రమబద్ధీకరణ) కు దరఖాస్తు చేసుకున్న వారందరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో మున్సిపాలిటీల పరిధిలలో 17906, గ్రామీణ ప్రాంతాలలో 6680 దరఖాస్తులను రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించేందుకు అర్హమైనవిగా గుర్తించినట్లు తెలిపారు. ఇప్పటికే పలువురు దరఖాస్తుదారులు రిజిస్ట్రేషన్ ఫీజులు చెల్లిస్తున్నారని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల పరిధిలలో ఎల్ఆర్ఎస్ రిజిస్ట్రేషన్ రుసుములో 25 శాతం రాయితీ కల్పించడం జరిగిందని ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులంతా రిజిస్ట్రేషన్ రుసుము చెల్లించాలని తెలిపారు. మార్చి 31 వ తేదీతో లే అవుట్ల దరఖాస్తుల రుసుము చెల్లించే గడువు ముగుస్తుందన్నారు. గడువు ముగిసిన తర్వాత మళ్ళీ రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అవకాశం ఉండదని, కావున దరఖాస్తుదారులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన రుసుములు చెల్లించాలని ఓ ప్రకటనలో కలెక్టర్ తెలిపారు.

## ఘనంగా దాదాసాహెబ్ కాన్షిరాం జయంతి వేడుకలు



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం బుగ్గారం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో దాదాసాహెబ్ కాన్షిరాం 91వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహనీయులు కాన్షిరాం చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి అంబేద్కర్ సంఘ నాయకులు దూడ లక్ష్మన్, పోషరాజ్, ఘనంగా నివాళులర్పించారు. తదనంతరం బహుజన నాయకులు దూడ తిరుపతి మాట్లాడుతూ పీడీత ప్రజలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ లు రాజ్యాధికారానికి వచ్చినప్పుడు మాత్రమే బడుగు బలహీనవర్గాల బ్రతుకులలో మార్పు వస్తుంది అందుకోసం సబ్బండ కులాలను చైతన్య పరుస్తూ త్వరలో బహుజన రాజ్యాన్ని సాధించి, కాన్షిరాం కలలు కన్నా స్వరాజ్యాన్ని సాధిద్దామని వాగ్దానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు దూడ లక్ష్మన్, డీ పోషరాజు, నక్క చంద్రమౌళి, నక్క రాజేందర్, అభిషేక్, వెంకటేష్, చందు, రవితేజ, అనిల్, అంజి, పోచయ్య, రామన్న తదితరులు ఉన్నారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

# సభ్యసమాజం సిగ్గుపడెలా సిఎం రెవంత్ మాటాలు

- పొలిటికల్ మెచ్యూరిటి లేకనే "మార్చరీ" వ్యాఖ్యలు
- పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్

**చట్టం రామగుండం :** సభ్యసమాజం సిగ్గుపడెలా సిఎం రెవంత్ మాటాలు, పొలిటికల్ మెచ్యూరిటి లేకనే మార్చరీ వ్యాఖ్యలు మాట్లాడుతున్నారని మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేసు నమోదు చేయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గోదావరిఖని వన్ టౌన్ పోలీస్టేషన్లో సీఎం రేవంత్ రెడ్డిపై ఫిర్యాదు చేశారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి సభ్య సమాజం తలదించుకునేలా కేసీఆర్పై మాట్లాడిన తీరును ఖండిస్తున్నామన్నారు. మాజీ సిఎం కేసీఆర్ పై ముఖ్యమంత్రి రెవంత్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ సమాజం క్షమించారన్నారు. తెలంగాణ ఉద్యమకారులను రెచ్చగొట్టే విధంగా శాంతి భద్రతా లకు విఘాతం కలిగించేలా మాట్లాడటం దారుణం అన్నారు. రక్తపు చుక్కలు నెలకు రాలకుండా తెలంగాణ రాష్ట్రం సాధించిన వాళ్లమని రెవంత్ రెడ్డి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.




# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఏనుగు రవీందర్ రెడ్డి



**చట్టం కామారెడ్డి ప్రతినిధి:** బాన్సువాడ ఇబ్రహీంపేట్ గ్రామంలో బాన్సువాడ మార్కెట్ కమిటీ చైర్మన్ మంత్రి అంజవ్వ గణేష్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతియుతంగా రంజాన్ మాసం జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పట్లోళ్ల దేవేందర్ రెడ్డి మాలెపు వెంకట్ రెడ్డి ఎలమంచిలి శ్రీనివాస్ పాత బాలకృష్ణ మాజీ జెడ్పిటిసి కొత్తకొండ భాస్కర్ ప్రతాప్ సింగ్ నందు పటేల్ కిషోర్ యాదవ్ దడిగి హైమద్ అంజద్ ఖాన్ రఫీ బండిపెద్ద సాయిలు మహబూబ్, మంజూరు, హర్షత్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు

# రైతుల సంక్షేమానికి కృషి చేయాలి



**చట్టం, కడెం :** నూతనంగా ఎన్నికైన ఖానాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతుల సంక్షేమానికి కృషి చేయాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శనివారం ఉట్నూరు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగెల భూమన్న వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్ మరియు డైరెక్టర్ లు కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గానికి శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపపి స్వీట్లు తినిపించి అభినదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, ఆ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానాన్ని కల్పిస్తుందన్నారు. నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతుల అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. రైతు లేనిది దేశం లేదని, రైతులే ఈ దేశానికి వెన్నుముక్కలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పొద్దుటూరి సతీష్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బరుపటి రమేష్ వర్మ, మండల అధ్యక్షులు మల్లేష్ యాదవ్, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ లు యాదగిరి, జలజ విట్టల్, నారాయణ, నాయకులు వాజీద్ ఖాన్, కొండాపూరం లక్ష్మన్, చంద్ర శేఖర్, రాజు రమేష్, ఆకుల లచ్చన్న, దేవందర్ గౌడ్, తిరుపతి రెడ్డి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# యువత రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలి



**చట్టం, నవీపేట్ :** యువత రోడ్డు భద్రత నియమ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని ట్రాఫిక్ సిఐ చందర్ నాయక్ సూచించారు. శనివారం ట్రాఫిక్ సీఐ బోధన్ పట్టణంలోని విద్యా వికాస్ కళాశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి పలు సూచనలు చేశారు. విద్యార్థి దశలోనే వాహనాలు నడపడం సర్వసాధారణమైందని అన్నారు. కావున ప్రతి విద్యార్థి వాహనాలు నడిపే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను తెలుసుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా వాహనానికి సంబంధించిన ధ్రువపత్రాలు మరియు వాహనదారుడి లైసెన్సు తప్పనిసరిగా దగ్గర ఉంచుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనం నడిపే సమయంలో హెల్మెట్ ను తూచా తప్పకుండా ధరించాలని కోరారు. జాగ్రత్తలు పాటించకుండా వాహనాలు నడిపి ఎందరో యువకులు రోడ్డు ప్రమాదాలకు గురై మరణయాతన పడ్డ సందర్భాలు కోకోలలు అని తెలిపారు. కావున తప్పనిసరిగా జాగ్రత్తలను పాటించవలసిందిగా పేర్కొన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించకుండా వాహనాలు నడిపినట్లయితే చట్టపుర పైన చర్యలతో పాటు జరిమాణాలు చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఠాణాఎస్సై, విద్యా వికాస్ విద్యా సంస్థల కరస్పాండెంట్ వై.శ్రీనివాసరావు, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతినిధులతో రెవిన్యూ డివిజనల్ అధికారి రమాదేవి సమావేశం



**చట్టం మెదక్ ప్రతినిధి :** రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశములు అనుసరిస్తూ జిల్లా ఎన్నిక అధికారి మరియు జిల్లా కలెక్టర్, మెదక్ ఆదేశాల అనుగుణంగా ఈరోజు మెదక్ ఆర్డీవో కార్యాలయంలో అన్నీ రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఆర్డీవో రమాదేవి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆర్డీవో రమాదేవి ప్రధానంగా ఫారం6, 7, 8 ల గురించి రాజకీయ పార్టీ ప్రతినిధులకు అవగాహన కల్పించారు. ఓటరు జాబితా నిరంతర నమోదు మరియు బూత్ స్థాయి ప్రతినిధుల నియామకం గురించి చర్చించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలకు అధికారులు సమాధానం ఇచ్చారు. ఈ సమావేశంలో తహశీల్దార్ లక్ష్మణ్ బాబు, సంబంధిత రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


# బాలాజీ దేవాలయంలో మారుమ్రోగిన రామనామం

- కోటి తలంబ్రాల దీక్షలో 300 మంది భక్తులు
- గ్రామ, గ్రామాన నిర్వహిస్తున్న రామకోటి సంస్థ
- రామకోటి రామరాజు చేస్తున్న కృషికి సన్మానం



**చట్టం, సిద్దిపేట (దుబ్బాక):** రామ నామమే ప్రాణమని శ్రీరామకోటి భక్త సమాజం చేస్తున్న గత 26 సంవత్సరాల ఆధ్యాత్మిక కృషి, పట్టుదలను గుర్తించి భద్రాచల దేవస్థాన గోటి తలంబ్రాల కార్యక్రమాన్ని ముచ్చటగా మూడో సారి సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజుకు 250 కిలోల వడ్లను అందించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రామకోటి రామరాజు గ్రామ, గ్రామాన తిరిగి లక్షల మంది భక్తులచే గోటి తలంబ్రాలు ఒలిపిస్తున్నారు. అందులో భాగంగా శనివారం నాడు సిద్దిపేట జిల్లా దుబ్బాకలోని శ్రీ బాలాజీ దేవాలయంలో కోటి తలంబ్రాల దీక్ష పెద్ద ఎత్తున నిర్వహించారు. ఇందులో 300 మందికి పైగా భక్తులు పాల్గొని రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఒలిచి రామకోటి రామరాజు అక్కడే అందజేషి రామభక్తిని చాటుకున్నారు. మేము భద్రాచల వెళ్ళలేకున్న మా తలంబ్రాలు వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి అద్భుత అవకాశం కల్పించినందుకు భక్తులు రామకోటి రామరాజును ఆలయం వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు అచ్చి లక్ష్మీ నర్సింహా ఆచార్య, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థాన కమిటీ నూతన పాలకవర్గ సభ్యులు



**చట్టం/పరకాల :** పరకాల మండలం మల్లక్కపేట శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థాన కమిటీ నూతన పాలకవర్గ సభ్యులు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. దేవాదాయ శాఖ నుండి వచ్చిన ఉత్తర్వులను ఎమ్మెల్యే కమిటీ సభ్యులకు అందజేశారు.అనంతరం సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు.


# దాతల సహకారంతో పాఠశాలకు పూర్వ వైభవం




- జిల్లా విద్యాధికారి రాజు

**చట్టం న్యూజ్ లింగంపేట్ :** దాతల సహకారంతో పాఠశాలకు పూర్వ వైభవం తీసుకొస్తామని జిల్లా విద్యాధికారి రాజు అన్నారు. శనివారం లింగంపేట మండలం లని పరమల్ల ప్రాథమిక పాఠశాల శిథిలా వ్యవస్థకు చేరుకోవడంతో పాఠశాల పునర్నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చారు. ప్రాథమిక పాఠశాల ను తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం బృందం సభ్యులు సందర్శించారు. గదులు శిథిల వ్యవస్థ చేరుకోవడంతో పాత పాఠశాలల భవనాన్ని పైకప్పులు తీసేసి మళ్లీ గోడలు కట్టి రెండు తరగతి గదులు మార్చడానికి తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం బృందం సభ్యులు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి చాప్టర్ మెంబర్ డాక్టర్ వాణి జెయింట్ అండ్ ట్రెజరర్ సునీల్ కుమార్ పాఠశాల స్థితిగతులను విద్య వ్యవస్థను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ శీతల వ్యవస్థకు చేరుకున్న పాఠశాల గదుల పునర్నిర్మాణ కొరకు తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం బృందం సభ్యులు రావడం మీ పలువురు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యా వ్యవస్థను పూర్వ వైభవం తీసుకురావడానికి కార్పొరేషన్ విద్యా వ్యవస్థను అందించడానికి దాతలు ముందుకు రావడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అనంతరం వారిని శాలువలు కప్పి పూల దండలు వేసి ఘనంగా సన్మానించారు. దాతల సహకారంతో మరిన్ని పాఠశాలలను పూర్వం తీసుకొస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ వేణు శర్మ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాములు మండల విద్యాధికారి షౌకత్ అలీ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు వసుధ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ సిద్ధవ్వ ఉపాధ్యాయులు విద్యా కమిటీ సభ్యులు తదితరులున్నారు.

# ఔరా అనిపించే పాండవుల గుట్ట అందాలు..






జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం నారాయణపురం రావులపల్లి శివారులోని ప్రకృతి రమణీయంగా ఉన్న పాండవుల గుట్టలు చూపరులను కనువిందు చేస్తాయి. హనుమకొండ భూపాలపల్లి ప్రధాన రహదారికి సుమారు కిలో మీటర్ దూరంలో ఉన్న పాండవుల గుట్టలు ఆకర్షణీయంగా ఉండి గుట్టల మీద గుట్టలు పేర్చినట్లు అందరిని కట్టిపడేస్తూ నిత్యము పాండవుల గుట్టకు పర్యాటకులు వచ్చేలా అందరినీ మైమరింపుకు గురి చేస్తున్నాయి. పురాతన కాలంలో ఏర్పడినటువంటి ఈ గుట్టలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పర్యవేక్షణ లేక నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. గతంలో పాండవుల గుట్ట అభివృద్ధికి ఇతోది కంగా కృషి చేస్తామని చెప్పిన పాలకులు వాటిని ఆదమరిచారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బొర్రా గుహలను తలపించే విధంగా రేగొండ మండలంలోని రావుల పల్లె శివారులో గల ఈ పాండవుల గుట్టలు నిజంగా చూపరు లకు కనువిందు చేస్తూ ఔరా అనిపిస్తాయి. ప్రతి శని ఆదివారాల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి పాండవుల గుట్టలకు పెద్ద సంఖ్యలో పర్యాటకులు చేరుకొని ఇక్కడ విడిది చేస్తారు. ముఖ్యంగా రాక్ క్లైమ్బింగ్ పాండవుల గుట్టలో ప్రసిద్ధి.ఇక్కడికి వెళితే చెప్పరాని అనుభూతి. చుట్టూ పచ్చని పకృతి తో, బిన్న రకాల పక్షుల కిలకిల రావాలు తో వీనుల విందు చేస్తూ అద్భుతమైన సోయగాలతో కట్టిపడేసే ఈ గుట్టలను ప్రభుత్వం అన్ని విధాలా అభివృద్ధి చేయాలి. ఎదురు పాండవులు వేసి వున్న రాతి చిత్రాలు అతి పురాతన మయినవి.ఈ చిత్రాలు ఏడు అడుగుల పొడవు వున్నాయి. ఇక్కడి గొంతెమ్మ గుహలోచేతి ముద్రలు, లిపులు ఉన్నాయి. ముదురు ఎరుపు రంగు లోకుడి చేతి ముద్రలు వున్నాయి. గుహ బయట వీరుల యుద్ధ సన్నివేశం చిత్రించబడి ఉంది.దీని గీతలు,రంగు ను బట్టి ఈ బొమ్మ పూర్వ కాలం నాటిదని తెలుస్తూ ఉంది. పాండవుల గుట్ట లోముక్యం గా ఎదురు పాండవులు, పోతి రాజు చెలిమే, మేకల బండ, ముంగిస బండ, తుపాకుల గుండు, చూడాల్సిన ప్రాంతాలు. ఇక్కడ ఆరు, ఏడు శతాబ్దాల నాటి లిపితో రాసిన రాతలు కనిపిస్తాయి. మధ్య ప్రదేశ్ లోని బింబెత్క గుహలలోని రాతి చిత్రాలకన్న పురాతనమైనవి గా భావిస్తూ వున్నారు. ఈ గుట్టలు సుమారు మూడు వేల ఎకరాల విస్తీర్ణంలో వున్నట్లు తెలుస్తోంది. ఇవి సున్నపు రాతి గుట్టలు. ఉలి తో చెక్క కుండానే ఈ రాళ్లు శిల్పాల రూపాలుగా మారాయి. సింహం, మొసలి, మనిషి ముఖం, రామ చిలుక, నంది ఇలా పలు ఆకృతులలో కనిపిస్తూ కనువిందు చేస్తాయి. ఈ జిల్లా లోని ఉద్యోగ, ఉపాధ్యాయులు సెలవు దినాలలో కుటుంబ సభ్యుల తో వెళ్లి సరదాగా గడుపుతారు. చుట్టూ పక్కల ఉన్నత, పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యా ర్తులు కూడా ఇక్కడికి వచ్చి ఎంజాయ్ చేస్తారు. పక్కనే రామన్న గూడెం తండా, జూబ్లీ నగర్ గ్రామాలు ఒక వైపు,మరో పక్క కొత్త పల్లి,గ్రామం వుంది. గతంలో ఇక్కడ హోటల్, వుండేవి. ప్రస్తుతం మూత పడింది. కొత్త పల్లి రహదారి నుండి పాండవుల గుట్ట కి వెళ్ళే రోడ్డు పూర్తిగా దెబ్బతింది. మరమ్మత్తు చేయాలని, కనీస వసతులు కల్పించాలని మనవి. ప్రభుత్వం, స్థానిక శాసన సభ్యులు పాండవుల గుట్టలును అభివృద్ధి చేయాలి. కామిడి సతీష్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా...9848445134..

# ప్రతి విద్యార్థికి కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి



**చట్టం న్యూస్ లింగంపేట్ :** ప్రతి విద్యార్థికి కంప్యూటర్ పరిజ్ఞానం కచ్చితంగా అవసరమని మండల విద్యాధికారి షౌకత్ అలీ అన్నారు. శనివారం లింగంపేట మండలంలోని శెట్పల్లి ఉన్నత పాఠశాలలో ఫండమెంటల్ లిటరసీ అండ్ న్యూమరస్ లో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏ ఎక్స్ ఎల్ అసిస్టెడ్ లాంగ్వేజ్ అండ్ మాథ్స్ లెర్నింగ్ ల్యాబ్ ని మండల విద్యాధికారి శ్రీ షౌకత్ ఆలీ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత పాఠశాల కాంపౌండ్ లో ఉన్న ప్రాథమిక పాఠశాల శెట్పల్లి విద్యార్థులకు సబ్జెక్టు వారీగా వెనుకబడిన కనీస సామర్థ్యాలు రాని వారికి కంప్యూటర్ పైన అవగాహన పెంచుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ని పరిచయం చేస్తూ తెలుగు, ఇంగ్లీష్ & మ్యాథ్స్ సబ్జెక్టు పైన వారి యొక్క సామర్థ్యాలను పరీక్షించడం జరుగుతుందన్నారు. అనంతరం వారి సామర్థ్యాలకు తగ్గట్టు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎక్సెల దిశా నిర్దేశం చేయడం జరిగిందన్నారు. దీని ద్వారా భవిష్యత్తులో విద్యార్థులకు కంప్యూటర్ పైన అవగాహన వచ్చి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీలో అలాగే సబ్జెక్టులలో తోడ్పాటు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసుధా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్యామల రాష్ట్ర రిసోర్స్ పర్సన్ అఖిల్, ఉపాధ్యాయులు రవి, ప్రదీప్, రాములు, హరికిషన్, సర్దార్, మంగమ్మ, ప్రవీణ్, అశోక్, సంతోష్, రాజేష్, అనురాధ సి ఆర్ పి పడమటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సరఫరాపై సమస్యల పరిష్కారానికి ప్రత్యేక మొబైల్ నెంబర్ ఏర్పాటు

**కమిషనర్ సిహెచ్ వెంకటేష్**

**చట్టం / పరకాల :** పురపాలక సంఘం పరకాల యందు రానున్న వేసవిలో త్రాగునీటి ఎద్దడి వంటి సమస్యలు తలెత్తకుండా ఉన్నతాధికారుల ముందస్తు సూచనల మేరకు మిషన్ భగీరథ ద్వారా ప్రతిరోజు త్రాగునీరు అందించడంలో భాగంగా ఈ యొక్క మంచినీటి సరఫరాలో ఎలాంటి సమస్యలు ఎదురైనా అట్టి సమస్యల పరిష్కారానికి వాటర్ సప్లై ఉద్యోగులు ఐదుగురితో వాటర్ సప్లై టాస్క్ ఫోర్స్ టీం ను ఏర్పాటు చేయడం జరిగింది. అంతేకాకుండా పట్టణ ప్రజలు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయుటకు వీలుగా 9989133635 మొబైల్ నెంబర్ ను ఏర్పాటు చేయడం జరిగింది. కావున పట్టణ ప్రజలు త్రాగునీటి సరఫరా లో వచ్చే సమస్యలపై ఫిర్యాదులు అందించి సమస్యలు త్వరితగతిన పరిష్కరించుటకు సహకరించగలరని తెలిపారు.

# యువకుని ప్రాణం తీసిన మట్టి లారీ



**చట్టం రామగుండం :** పెద్దంపేట్ గ్రామానికి చెందిన మేరుగు కుమార్(45) అనే వ్యక్తి శనివారం ఉదయం పెద్దంపేట నుండి అంతర్గాం వైపు వస్తుండగా, అదే సమయంలో బుగ్గరోడ్డు వైపునుండి అతివేగంగా వస్తున్న మట్టిలారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమీపంలోని చౌరస్తాలో జరిగింది. తీవ్రంగా గాయాలు కావటంతో మృతుడు కుమార్ అక్కడికక్కడే మృతిచెందాడు. కాగా పూర్తి రవాణా నిబంధనలు పాటిస్తూ హెల్మెట్ తో నెమ్మదిగా వస్తున్న కుమార్ ను మట్టి కాంట్రాక్టర్లు పొట్టనపెట్టుకున్నారని అఖిల పక్షనేతలు రోడ్డుపై బైటాయించి ధర్నాకు దిగారు. దొంగ మట్టిని తొందరగా ఎత్తుకెళ్లాలనే ఉద్దేశంతో కాంట్రాక్టరు చేస్తున్న ఒత్తిడిమేరకే డ్రైవర్లు లారీలను అతివేగంగా నడుపుతున్నారని, దీనికి కారకులైన వారిని శిక్షించి మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. ధర్నాలో బీఆర్ఎస్ సీనియర్ నేత కౌశిక హరి, కాంగ్రెస్ నేత పెండ్యాల మహేష్, ఉరిమిట్ల రాజలింగం, శ్రీనివాస్, పెద్దంపేట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ లో రసవత్తరంగా కుస్తీ పోటీలు



**చట్టం న్యూస్ లింగంపేట్ :** లింగంపేట మండలంలోని కొండాపూర్ గ్రామంలో శనివారం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు నిర్వహించారు. శనివారం మధ్యాహ్నం నుండి కుస్తీ పోటీలు ప్రారంభమయ్యాయి. ప్రతి సంవత్సరం హోలీ పండుగ మరుసటి రోజు కుస్తీ పోటీలు నిర్వహించడం జరుగుతుందని గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. అందులో భాగంగానే శనివారం మధ్యాహ్నం నుడి మొదలుకొని రెండు తులాల వెండి కడియం వరకు కుస్తీ పోటీలను నిర్వహించారు కుస్తీ పోటీలో రసవత్తరంగా జరిగాయి. కుస్తీ పోటీలను ఆసక్తితో తిలకించారు. విజేతలకు రెండు తులాల వెండి కడియాన్ని గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు అందజేశారు.

# బహిరంగ సభ సభాస్థలి ఏర్పాట్లు పరిశీలన

**చట్టం / పరకాల :** వరంగల్ జిల్లాలో ఏప్రిల్ 27 న నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభ ఏర్పాటుకు దేవన్నపేటలో(సభాస్థలి) చేయాల్సిన ఏర్పాట్లు మరియు సభాస్థలికి అనుసంధానంగా ఉన్న ప్రధాన రహదాలును,పార్కింగ్ స్థలాలను మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి ,దాస్యం వినయ్ భాస్కర్ ,పెద్ది సుదర్శన్ రెడ్డి ,నన్నపనేని నరేందర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నలందలో ఘనంగా 21 వార్షికోత్సవ సంబరాలు






**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మామిడిపల్లిలో గల నలంద స్కూల్లో స్కూల్ 21 వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంవీఐ వివేకనంద రెడ్డి, ఎంఈఓ పింజ రాజ గంగారం, ఈ అభ్యాస అకాడమీ వ్యవస్థాపకులు డాక్టర్ భువనగిరి పాణి పవన్ శాస్త్రి, జబర్దస్త్ ఫేమ్ యాక్టర్స్ ఇమ్మానుయేలు, నూకరాజు, ప్రత్యూష, చామంతి సీరియల్ యాంకర్ వినిత రెడ్డి, జానకి రామయ్య గారి మనవరాలు, ఆర్మూర్ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గొప్ప గొప్ప వ్యక్తుల జీవితాలను ప్రేరణగా, ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. నలంద పాఠశాల 21 వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా నలంద యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శ్రీనివాస కళ్యాణ ప్రదర్శనతో దేవుని పట్ల ఏ విధంగా భక్తి ఉండాలో ఏకలవ్య ప్రదర్శనతో గురు శిష్యుల మధ్య సత్సంబంధం ఏ విధంగా ఉండాలో, మగువా మగువా నాట్య ప్రదర్శనతో స్త్రీల పట్ల ఏ విధంగా నడుచుకోవాలో అలాగే చేసినటువంటి ప్రతి నాట్య ప్రదర్శనలో ఒక చక్కటి మెసేజ్ సమాజానికి ఇవ్వడం జరిగింది. అలాగే విద్యార్థులు వారి యొక్క నృత్య ప్రదర్శనతో అందర్నీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో నలంద యాజమాన్యం ప్రసాద్, సాగర్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు, మిత్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అదేవిధంగా కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి పాఠశాల యాజమాన్యం ధన్యవాదాలు తెలిపారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ ఉద్యమ నేత



**చట్టం, గూడూరు :** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం శనివారం వివిధ పెళ్లి కార్యక్రమంలో ఆశీర్వదిస్తూ హాజరవుతులో భాగంగా నక్కలగుట్ట తండా జాటోతు నరసింహ బద్రి కుమార్తె గౌతమి కిమ్యా వివాహానికి సామాజిక జాతీయ భావం గల ఉద్యమ నేత తెలంగాణ శ్రీనివాస్ నాయక్ హాజరై ఆశీర్వదిస్తూ.. నిండు నూరేళ్లు అన్యోన్యంగా ఉండాలని సర్వజన, విశ్వజననీ ఆశీర్వాదం కలగాలని.. బంధం, బలగం, తల్లిదండ్రులచే, సమాజం చే మన్ననలు పొందాలని అప్పుడే జీవితానికి స్థిరత్వం, ఆనందాన్నిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య పవన్, లక్ష్మణ్, కోర్ర రాము, సిద్ధు, కుమ్మరి యాకయ్య మందాల సాయి రెడ్డి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పై స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ వార్షికోత్సవం

- **ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి**




**చట్టం, హయత్ నగర్ :** హయత్ నగర్ డివిజన్ పరిధి సూర్య నగర్ కాలనీలోని పై స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ వార్షికోత్సవాన్ని యాజమాన్యం శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ.. యాన్యువల్ డే, సైన్స్ ఫేర్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో ఉన్నటువంటి కళా నైపుణ్యాన్ని, వారి ప్రతిభను గుర్తించవచ్చని, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న స్కూల్ యాజమాన్యాన్ని వారు అభినందించారు. ఈ సందర్భంగా పై స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ నిర్వాహకులు మాట్లాడుతూ..మా విద్యాసంస్థను ఇంతగా ఆదరిస్తున్నటువంటి ఈ ప్రాంత ప్రజలకు, స్థానిక ప్రజా ప్రతినిధులకు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబరచిన పలువురు విద్యార్థులకు మొమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## స్కిల్డ్ అప్ గ్రాడేషన్ సర్టిఫికెట్ కార్యక్రమం



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని సి కన్వెన్షన్ హాల్లో శనివారం రోజు ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ కుమార్ రెడ్డి, ఆదేశాల మేరకు హైదరాబాద్ న్యాక్ సంస్థ వారి స్కిల్డ్ అప్ గ్రాడేషన్ సర్టిఫికెట్ కార్యక్రమానికి హాజరైన అభ్యర్థులకు వారి వారి వృత్తి నైపుణ్యం గురించి ట్రైనింగ్ చేయించి సర్టిఫికెట్ ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నాక్ వారి సౌజన్యంతో ప్రాచాత్య దేశాలలో పని చేయుటకు అనుభవం కలిగిన భవన నిర్మాణం నైపుణ్య స్కిల్డ్ వర్కర్స్ కు న్యాక్ సంస్థ వారి స్కిల్డ్ అప్ గ్రాడేషన్ సర్టిఫికెట్ శిక్షణ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ పట్టణ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, ఆర్మూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ పవన్ పండిట్, వెంకట్రాం రెడ్డి, ఆలూరు మండల అధ్యక్షులు ముక్కెర విజయ్, భూపేందర్, చిట్టి, నటరాజ్, గిరి, ఫయీం, జిమ్మీ రవి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్గీకరణ జరిగే వరకు ఉద్యమాలు ఆపొద్దు



**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** పద్మశ్రీ ఎమ్మార్పిఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు.. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ఎదుట పట్టణ శాఖ అధ్యక్షులు బడుగు లింగయ్య మాదిగ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు 6వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి హాజరై మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ చట్టం అసెంబ్లీలో ఆమోదం పొంది అమలులోకి వచ్చేంత వరకు ఎమ్మార్పిఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో అన్ని మండలాల్లో నిరాహార దీక్షలు, నిరసన ప్రదర్శనలు, ధర్నాలు కొనసాగించాలని ఎంఆర్పిఎస్, ఎంఎస్పి, ఎంఎస్ఎఫ్, అన్ని అనుబంధ సంఘాల నాయకులకు, కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఈ నెల 17న జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ చట్టం కోసం బిల్లు పెడతామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఎమ్మార్పిస్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరాహార దీక్షల్లో ఉద్యమ కార్యక్రమాల్లో మాదిగ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ పక్రియ తుది దశకు చేరిన సందర్భంలో పార్టీలకతీతంగా, ఉద్యమ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ రాష్ట్ర నాయకులు ఆవునూరి ప్రభాకర్ మాదిగ, జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి మాదిగ, జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ మాదిగ, తంగళ్లపల్లి మండల అధ్యక్షులు సావనపెల్లి బాలయ్య మాదిగ, పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కత్తరపాక సంతోష్ మాదిగ, సీనియర్ నాయకులు మంగళి చంద్రమౌళి మాదిగ, ఆవునూరి లచ్చన్న మాదిగ, సిరిసిల్ల రాజానర్సు మాదిగ, ఎడ్ల రవి మాదిగ, నేధురి బాబు మాదిగ, మునిగే శంకర్ మాదిగ,సామల్ల ప్రతాప్ మాదిగ, గసికంటి కళ్యాణ్ మాదిగ, ఆవునూరి ఎల్లం మాదిగ, అందె చంద్రయ్య మాదిగ, దేవరాజు మాదిగ, మొర్రాయిపల్లి భూమరాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 20 క్వింటాళ్ళ పిడిఎస్ రైస్, ఆటో పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

**చట్టం రామగుండం కమిషనరేట్:** రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్సు సీఐ రమేష్‌బాబు ఆధ్వర్యంలో ఎస్ఐ రాజేష్, టాస్క్ ఫోర్సు సిబ్బందితో కలిసి పెద్దపల్లి జోన్ బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కన్నాల గ్రామం లో ఒక షెడ్ లో అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని నిల్వ ఉంచారనే సమాచారం మేరకు తనిఖీ చేయగా అక్కడ ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, పిడియస్ రైస్ తరలించేందుకు సిద్ధంగా ఉన్న ఆటో ట్రాలీ, నిల్వ ఉన్న సుమారు 20 క్వింటల్లా పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది.స్వాదినపరుచుకున్న 20 క్వింటాల



పిడిఎస్ రైస్, ఆటో, నిందితులను తదుపరి విచారణ నిమిత్తం బసంత్ నగర్ పోలీస్ వారికీ అప్పగించడం జరిగింది. వాటి విలువ సుమారు 78,000 రూపాయలు.


## పాఠశాల స్థాయి నుంచే సాంకేతిక పరిజ్ఞానం అవసరం




**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ పరిధిలోని గాంధీ నగర్ లో గల ఆక్స్ఫర్డ్ పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన 3 రోజుల రోబోటిక్స్ వర్క్ షాప్ శనివారం రోజు ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ మానస గణేష్, ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక రంగాలలో పరిజ్ఞానం ఎంతో అవసరమని ఆయన అన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో సాంకేతిక పరిజ్ఞానం నానాటికీ నూతన పుంతలు తొక్కుతోందన్నారు. ఇలాంటి ఫోటీ పరిస్థితుల్లో ప్రతి విద్యార్థికి సాంకేతిక పరిజ్ఞానం అవసరమని, పాఠశాల స్థాయి నుండే విద్యార్థులు దీనిపై పట్టు సాధించాలని ఆయన అన్నారు. నేర్చుకున్న టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని దుర్వినియోగం కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా హాజరైన రోబో చాంప్ సంస్థ అధినేత నిజామీ, మాట్లాడుతూ విద్యార్థులు చాలా ఉత్సాహముతో రోబో నిర్మాణాన్ని సునాయాసంగా నేర్చుకున్నారని వారిని ప్రశంసించారు. పాల్గొన్న విద్యార్థులకు వారి సంస్థ తరఫున సర్టిఫికెట్ లను అందజేశారు. విద్యార్థులు స్టేజి పైన 8 రోబోలను తయారు చేసి వాటి పనితీరును అతిథులు ఉపాధ్యాయులు, విద్యార్థుల ముందు ప్రదర్శించారు. వర్క్ షాప్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పాలనాధికారిణి పద్మ, ముఖ్య శిక్షణాధికారి సంతోష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్ విద్య బోధన

**చట్టం ఆర్మూర్:** ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్ విద్యాబోధనపై అవగాహన కల్పిస్తున్నట్లు ఆర్మూర్ మండల విద్యాధికారి పింజ రాజగంగారం తెలిపారు. శనివారం రోజు ఆర్మూర్ మండలంలోని కోమన్ పల్లి, పెర్కిట్, అంకాపూర్, సూర్బీ ర్యాల్, మంథని గ్రామాల మూడు, నాలుగు, ఐదవ తరగతి విద్యార్థులకు వెనుకబడిన విద్యార్థులకు కంప్యూటర్ బోధన ఎంతో దోహదపడుతుందని. ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయా గ్రామాల పాఠశాలలో కంప్యూటర్ గదులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల కమిటీ తదితరులు పాల్గొన్నారు.



## మున్నూరు కాపు నూతన కార్యవర్గం ఎన్నిక



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని హుస్నాబాద్ కాలనీ గల మున్నూరుకాపు బాజన్న గైని పంత నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షునిగా పుప్పాల గిరి, కమిటీ సభ్యులుగా బోడమిది సురేష్, పాల భాస్కర్, లక్కాకుల శేఖర్, ఆకుల గంగారాం, సర్వసమాజ్ సభ్యునిగా కలిగోట భూమేశ్వర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో మాజి అధ్యక్షుడు దోమకొండ రాజు, సడక్ మోహన్, కుకునూర్ లింగన్న, కలిగోట గంగాధర్, ఆకుల శ్రీనివాస్, బోడమిది బాజన్న తదితరులు పాల్గొన్నారు.

## మార్చి చివరివారంలో అంబేద్కర్ జ్ఞానమాల



**చట్టం రామగుండం :** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, ఆలయ ఫౌండేషన్, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మార్చి చివరివారంలో, ఉత్తర తెలంగాణలోని అన్ని జిల్లాలలో మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, ఆలయ ఫౌండేషన్, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు, అంబేద్కర్ జన్మస్థలమైన ఇండోర్ జిల్లా మౌ పట్టణం లోని అంబేద్కర్ ఇంటిలో అంబేద్కర్ అస్థికల వద్ద, కంకణ దీక్ష చేపట్టడం జరిగిందన్నారు అదేవిధంగా రైసన్ జిల్లాలో సామ్రాట్ అశోక చక్రవర్తి గౌతమ బుద్ధుని, అస్థికల వద్ద నిర్మించిన సాంచి స్తూపం వద్ద దీక్ష చేయడం జరిగింది. పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమానికి, మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి నీ శనివారం కలిసి ఆహ్వానించినట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు,మైస రాజేష్, ఆలయ ఫౌండేషన్, సీఈవో,తీట్ల రమేష్ బాబు, డిప్యూటీ సీఈవో,మిట్టపల్లి రాజేంద్ర కుమార్ లు తెలిపారు బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలై 2024 నవంబర్ 26 కు, 75 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలో నవంబర్ 26 2024న ప్రారంభమైన పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమాన్ని చేపట్టేందుకు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి దళిత బహుజన సంఘాలు ఆసక్తి చూపుతున్నాయన్నారు, కలిసి వచ్చే దళిత బహుజన అనగారిన వర్గాల వర్గాలతో పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు అన్ని వర్గాల వారు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## నూతన అధ్యక్షుడి ఎన్నిక



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పోచమ్మ గల్లి, అంబేద్కర్ మాల సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా నియామకం భారతీయ జనతా పార్టీ ఆర్మూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి పులి యుగంధర్ ను అభినందిస్తూ శాలువాతో ఘనంగా సన్మానించి మిఠాయి తినిపించారు. ఈ సందర్భంగా పులి యుగంధర్ మాట్లాడుతూ తన సామాజిక వర్గ అభివృద్ధికి, సామాజిక వర్గ సమస్యల పైన, సమస్యల పరిష్కారంకై కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్ కుమార్, బిజెపి ఆర్మూర్ పట్టణ ఉపాధ్యక్షులు దోండి ప్రకాష్, కార్యదర్శి మిర్యాల్కర్ కిరణ్, రెడ్డబోయిన దక్షిణ మూర్తి, బట్టు రాము, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కలలు కనాలి వాటిని నిజం చేసుకోవాలి

- **కష్టంతో ఇష్టపడి చదుకోవాలి**
- **పలు పాఠశాలల్లో విజయస్ఫూర్తి కార్యక్రమం**



**చట్టం న్యూస్ లింగంపేట్ :** విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడేందుకు, కలలు కనాలి వాటిని నిజం చేసుకోవాలని ప్రతివిద్యార్థి అబ్దుల్ కాలం కావచ్చు అని హెల్పింగ్ బ్రిడ్జ్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ప్రతినిధులు అన్నారు. లింగంపేట్ మండలంలోని పోతాయిపల్లి, పోల్కంపేట్, ఐలపూర్, భవానీపేట్ ఉన్నత పాఠశాలల్లో శనివారం హెల్పింగ్ బ్రిడ్జ్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ తరఫున పదవ తరగతి విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ విజయస్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధిలు అజయ్, సత్యనారాయణరెడ్డి లు, మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళ్లాలని మానసిక ప్రశాంతతతో చదివితే చదివిన అన్ని అంశాలు గుర్తు ఉంటాయని పరీక్షల పట్ల భయాన్ని వీడి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకుని రావాలని తెలిపారు. పదవ తరగతి తరువాత ఉన్న విద్యా ఉద్యోగ అవకాశాలను పూర్తిగా వివరించారు, కార్యక్రమంలో భాగంగా చిన్న విద్యార్థులకు పరీక్ష కిట్లను బహుమతిగా అందజేశారు. కార్యక్రమంలో హెల్పింగ్ ఎడ్యుకేషన్ సంస్థ ప్రతినిధులు సత్యరాయణ రెడ్డి, అజయ్, రామానుజ చారి, రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజల్ రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు సురేష్, నర్సింలు, దేవేందర్, నారాయణరావు, సాయన్న, తిరుపతి, బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన ఆయమ్మ...

- **కుటుంబానికి పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయం**



**చట్టం రామగుండం :** గోదావరిఖని సీతా నగర్ లోని శ్రీ సరస్వతి హై స్కూల్ లో 32 సంవత్సరాలు ఆయమ్మగా పనిచేసిన ఐలవేణి పోచమ్మ ఇటీవల అనారోగ్య కారణంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న శ్రీ సరస్వతి హై స్కూల్ పూర్వ విద్యార్థులు పోచమ్మ కుటుంబానికి ఆర్థిక చేయూతను అందించాలని నిర్ణయించుకున్నారు. 2001 నుండి 2011 వ సంవత్సరం వరకు పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు అంతా కలిసి 10000 రూపాయలను స్థానిక సీతా నగర్ లో ఉన్న వారి నివాసానికి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయుడు S.తిరుపతి రెడ్డి,విద్యార్థులు ఉయ్యాల బాలకృష్ణ, స్వరూప, శ్రీధర్,తిరుపతి, శ్రీనివాస్, కృష్ణంరాజు, విజయ్, రమేష్, మల్లీశ్వరి, రాణాప్రతాప్,నరేందర్, సంతోష్, శ్రీకాంత్, రాంబాబు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## భూమి పూజ

**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని గంగా సమందర్ గ్రామములో శనివారం రోజు ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, అభివృద్ధి పనులలో భాగంగా రామాలయం, శివాలయం ఆవరణలో ఐమాక్స్ లైట్, పూజారి నివాస గృహం కొరకు సి ఆర్ ఆర్ గ్రాంట్ నిధులు ఐదు లక్షలు, ఎస్ డి ఎఫ్. గ్రాంట్ నిధులు. 5 లక్షలు. తను ప్రత్యేక శ్రద్ధతో మొత్తం పది లక్షలు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నేడు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, వినయ్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ మా గ్రామం పై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి పనులకు నిధులు అడిగిన వెంటనే ఇస్తూ గ్రామానికి వెన్నంటి ఉంటూ మా గ్రామం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టినందుకు ధన్యవాదాలు తెలిపారు.



